
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఆదివారం 22-11- 2026 సంపుటి : 6 సంచిక : 274 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

కూటమి ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

-గవర్నర్‌కు వైయస్సార్సీపీ వినతి


2లో

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలు, దౌర్జన్యాలపై గవర్నర్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు
- హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేశారు
- పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఆధారాలతో గవర్నర్‌కు వినతిపత్రం
- రాష్ట్రపతికి, పార్లమెంట్‌కు ప్రభుత్వ రద్దు సిఫారసు చేయాలని విజ్ఞప్తి
- తాడిపత్రి, కడప, పుంగనూరులో దాడులు.. పెట్రోల్ బాంబులతో దౌర్జన్యాలు
- నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు అడుగడుగునా అక్రమాలే
- ఎన్నికలను రద్దు చేసి మళ్లీ న్యాయబద్ధంగా నిర్వహించాలి
- డీజీపీ విధులు కూడా చంద్రబాబు, లోకేష్ నిర్వహిస్తున్నారంటూ బొత్స విమర్శలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కూటమి ప్రభుత్వం
- 92 శాతం స్ట్రైక్ రేట్‌పై బొత్స వ్యంగ్యాస్త్రాలు
- గవర్నర్ సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం

తెలంగాణ నీళ్లను కాపాడే సోయి లేదా?

కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యం

నాగార్జునసాగర్‌లో ఏపీ చేపట్టిన పనులను వెంటనే నిలిపివేయాలి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాసిన లేఖలు, డీఓ నంబర్లు బయటపెట్టాలి

ప్రాజెక్టుల వారీగా నీటి వినియోగ లెక్కలు వెల్లడించాలి

మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి డిమాండ్



నల్గొండ, అభ్యుదయం : తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ జలహక్కుల విషయంలో ప్రభుత్వం నేరపూరిత నిర్లక్ష్యానికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్‌లో ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సాగర్‌లో ఏపీ చేపట్టిన పనులను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏం చేసిందో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖలు రాశామని చెబుతున్నారని, ఆ లేఖలు ఏ తేదీల్లో రాశారు, వాటి డీఓ నంబర్లు ఏమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. లేఖలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. కేవలం మాటలతో కాకుండా స్పష్టమైన ఆధారాలతో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.కొత్త ప్రాజెక్టులు, పథకాల విషయంలో పొరుగు రాష్ట్రానికి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు సమాచారం ఇచ్చారా లేదా అన్నది స్పష్టం చేయాలని కోరారు. చెన్నై తాగునీటి అవసరాల పేరుతో శ్రీశైలం నుంచి మొదలైన నీటి తరలింపు క్రమంగా భారీ స్థాయికి చేరిందని ఆరోపించారు. అదే తరహాలో నాగార్జునసాగర్‌లోనూ పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.తెలంగాణ 128 టీఎంసీల నీటిని వినియోగించుకుందని చెబుతున్న ప్రభుత్వం, ఏ ప్రాజెక్టు నుంచి

రేవంత్ రెడ్డి తీరుతోనే ఏపీ జలదోపిడీకి పాల్పడుతోంది

చంద్రబాబుకు గురుదక్షిణగా తెలంగాణ నీళ్లను అప్పగించారు

వారం రోజుల్లో ఏపీ అక్రమ ప్రాజెక్టును ఆపాలి.. లేదంటే వేలాది మందితో నాగార్జున సాగర్ డ్యామ్‌ను ముట్టడిస్తాం

తెలంగాణ రక్షణ సేన చీఫ్



హైదరాబాద్, అభ్యుదయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ జలవనరులపై అక్రమంగా కన్నేసిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చంద్రబాబును ప్రజాభవన్‌కు

నారా దుశ్శాసనుడి చేతిలో ప్రజాస్వామ్యానికి వస్త్రాపహరణం


2లో

- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిగ్గింగ్‌తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో అక్రమాలు
- నామినేషన్లు వేయనీయకుండా అడ్డంకులు.. వేసిన నామినేషన్లు సైతం

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

- ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలి
- గుర్తింపు కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన భేటీ
- మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో సమావేశం

2లో




2లో

మహిళల భద్రతకు రూ.30 లక్షల విరాళం అందించిన శ్రీ కార్తికేయ ఫార్మా

- శ్రీ కార్తికేయ ఫార్మా ఉదార సహకారం
- హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ మహిళా ఫోరమ్‌కు విరాళం
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్ ఆధ్వర్యంలో భద్రతా కార్యక్రమాలు
- ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యంతో నగర భద్రతకు ప్రోత్సాహం



పులి కదలికలపై నిరంతర నిఘా

- ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చర్యలు చేపట్టాలి
- అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేక రెస్క్యూ బృందాలను రప్పించండి
- పులిని సురక్షితంగా పట్టుకునేలా చర్యలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2లో

- ఆంధ్రప్రదేశ్‌లో నీలిట్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ క్యాంపస్ ప్రారంభం
- ప్రపంచంలోనే క్వాంటం కంప్యూటింగ్, ఏఐ రంగాలకు ప్రత్యేక తొలి విశ్వవిద్యాలయ క్యాంపస్
- గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తాత్కాలిక క్యాంపస్ ప్రారంభం
- కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నీలిట్ విద్యా సంస్థ ఏర్పాటు
- క్యాంపస్‌ను ప్రారంభించిన కేంద్ర ఐటీ శాఖ ఆర్థిక సలహాదారు డాక్టర్ ఎ. ప్రతిభ
- కార్యక్రమంలో పాల్గొన్న నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి

ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

-సంక్షేమం, అభివృద్ధికి ప్రజల ఆమోదం

-వైసీపీ డ్రామాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదు

-సామాన్య కార్యకర్తలు, విద్యావంతులకే జెడ్పీ పీఠాలు

-సీఎం చంద్రబాబు



అమరావతి, అభ్యుదయంజడ్పీ మండల ప్రజా పరిషత్ ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చంద్రబాబు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు అండగా నిలిచారన్న సీఎం చంద్రబాబుజిల్లా పరిషత్ ఎన్నికల్లో 96.42 శాతం స్ట్రయిక్ రేట్ సాధించినట్లు వెల్లడి సామాన్య కార్యకర్తలు, మహిళలకు పదవుల్లో అధిక ప్రాధాన్యం వైసీపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారన్నముఖ్యమంత్రిప్రజాప్రతినిధుల పనితీరు ఆధారంగా తగిన చర్యలు ఉంటాయని స్పష్టీకరణ స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ పన్నిన కుట్రలు, కుతంత్రాలను ప్రజాస్వామ్యబద్ధంగా తిప్పికొట్టిన రాష్ట్ర ఓటర్లకు హ్యాట్సాఫ్ చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. స్థానిక సంస్థల

మిగతా 2లో

మత్స్యకారులకు భరోసా


2లో

-గంగపుత్రుల సంక్షేమానికి పెద్దపీట

-మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1.34 లక్షల కుటుంబాలకు సాయం

-జీవో 217 రద్దుతో మత్స్యకార సహకార సంఘాల హక్కులకు రక్షణ

-ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే

-ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.2,328.89 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

కాంగ్రెస్‌కు రాజీనామా..

2లో

- ప్రవీణ్, శ్రీనాథ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు
- అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరేందుకు నేతల నిర్ణయం
- బైరతాబాద్, సోమాజిగూడ నుంచి ర్యాలీల ప్రారంభం
- జెండా ఊపి ర్యాలీలను ప్రారంభించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ నీళ్లను కాపాడే సోయి లేదా?

ఎంత నీటిని తీసుకుంది, ఏయే ప్రాంతాలకు ఎంత నీరు అందించిందో ప్రాజెక్టుల వారీగా లెక్కలు వెల్లడించాలని జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని లో లెవల్, హై లెవల్ కాలువల కింద ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో, మహబూబ్‌నగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా ఎంత నీటిని సరఫరా చేశారో సంవత్సరాల వారీగా వివరించాలని నిలదీశారు. మరోవైపు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచిస్తున్న ప్రభుత్వం, ఆ పంటలకు అవసరమైన నీటిని ఎక్కడి నుంచి అందిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. నీటి తడి లేకుండా ఏ గింజా మొలకెత్తదని, కూరగాయల సాగుకు సైతం నీరు అవసరమని పేర్కొన్నారు. ఏ పంటకు ఎంత నీటిని కేటాయిస్తారో స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని కోరారు. డి-25, డి-37, డి-39, డి-40 పరిధిలోని రైతులు కనీసం చెరువులకైనా నీటిని విడుదల చేయాలని ఎదురుచూస్తున్నారని తెలిపారు.

తెలంగాణ ప్రజల తాగు, సాగునీటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. నాగార్జునసాగర్‌లో ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేసి, రాష్ట్రానికి దక్కాల్సిన కృష్ణా జలాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి తీరుతోనే ఏపీ జలదోపిడీకి పాల్పడుతోంది

ఆహ్వానించి కాళ్లు కడిగి, గురుదక్షిణగా తెలంగాణ నీళ్లను అప్పగించారని విమర్శించారు. అందుకే ఏపీ ప్రభుత్వం పోలవరం--బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టిందని ఆరోపించారు.నాగార్జున సాగర్‌పై ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును వారం రోజుల్లోగా నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వేలాది మంది ప్రజలతో నాగార్జున సాగర్ డ్యామ్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ జలవనరులు, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం తమ పార్టీ ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాల్లో సీఎం రేవంత్ రెడ్డి అన్ని ప్రొటోకాల్స్‌ను విస్మరించి వ్యవహరిస్తున్నారని కవిత విమర్శించారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేయకుండా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో అనధికారిక సమావేశానికి వెళ్లి పోలవరం--బనకచర్ల ప్రాజెక్టుకు అంగీకరించి వచ్చారని ఆరోపించారు. తాగునీటి అవసరాల పేరుతో ఏపీ ప్రభుత్వం ఇప్పుడు నాగార్జున సాగర్ జలాలను తరలించేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు నీటి తరలింపు ఏ స్థాయిలో జరిగిందో తెలంగాణ ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. తాగునీటి అవసరాల పేరుతో శ్రీశైలం ప్రాజెక్టుపై పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్మించి, ప్రస్తుతం రిజర్వాయర్ నీటిని తరలించుకుపోతున్నారని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

అమరావతి,స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకుని సాగించిన అక్రమాలు, దౌర్జన్యాలపై శాసనమండలి వైయస్సార్సీపీ నేతలు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణతో పాటు ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, కల్పలత రెడ్డి, మొండితోక అరుణ్, రుహుల్లా, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్, మేరుగ నాగార్జున, వైయస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గవర్నర్ ని కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను సైతం అమలు చేయకుండా, వైయస్సార్సీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయకుండా ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించిన కూటమి ప్రభుత్వానికి ఒక్క రోజు కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదని వైయస్సార్సీపీ నేతలు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న ఈ ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి, పార్లమెంట్‌కు సిఫారసు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు.

గవర్నర్‌ను కలిసిన వారిలో అనంతరం లోక్‌భవన్ వద్ద బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు.

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడని అరాచకాలు:

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ దఫా జరిగిన దారుణమైన ఘటనలు మునుపెన్నడూ జరగలేదని గవర్నర్ కి వివరించాము. ముఖ్యంగా హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం గౌరవించకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దౌర్జన్య కాండ, దుశ్శాసన పర్వం కొనసాగించారు

. ఎంతో శాంతియుతంగా ఉండే ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఇలాంటి అరాచకాలు సృష్టించడం రాష్ట్రానికి ఏమాత్రం మంచిది కాదు. కలకాలం వాళ్లే అధికారంలో ఉండిపోతామన్న ఆలోచనతో ఇంత దౌర్జన్యాలు చేస్తున్నారు. రాత్రి పోతే పగలు వస్తుంది, పగలు పోతే రాత్రి వస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

నారా దుశ్శాసనుడి చేతిలో ప్రజాస్వామ్యానికి వస్త్రాపహరణం

తాడేపల్లి, భీమోదయం: ఏపీలో జరుగుతున్న అరాచకాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. రిగ్గింగులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైనంపై ట్వీట్ చేశారు. అరాచకాలకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలిచిన వీడియోలను పోస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికలు రిగ్గింగ్,

జిల్లా పరిషత్ ఎన్నికలు రిగ్గింగ్, మండల పరిషత్ ఎన్నికలు రిగ్గింగ్, ఇప్పుడు పార్టీలకు అతీతంగా జరిగే పంచాయతీ ఎన్నికలు సైతం రిగ్గింగ్. ఎన్నిక ఏదైనా చివరకు టోటల్ ప్రజాస్వామ్యమే రిగ్గింగ్. గొర్రెతోలు కప్పుకున్న తోడేలు – నారా స్వామ్యం. నారా దుశ్శాసనుడి చేతిలో పట్టపగలే ప్రజాస్వామ్యానికి వస్త్రాపహరణం అని ధ్వజమెత్తారు.

రక్తపు మరకలు అంటించి..

ఏపీలో స్థానిక ఎన్నికల తీరు చూస్తే పాడె కట్టిన ప్రజాస్వామ్యం లా ఉందని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్లు వేయనివ్వకుండా, వేసినవాటిని అధికారులే చించేసిన ప్రజాస్వామ్యం, పోలింగ్ బూత్‌లను ఆక్రమించి, ప్రజల ఓట్లను అపహరించిన ప్రజాస్వామ్యం, గెలిచినవారిని ఓడినట్టుగా ప్రకటించిన ప్రజాస్వామ్యం, ఆర్వోలు, పోలీసులు, అధికార పార్టీ నేతలు కుమ్మక్కై ఫలితాలను శాసించే ప్రజాస్వామ్యం, నడిబజార్లో ప్రజాస్వామ్యానికి వెలకట్టి, పోలీసులు, అధికారులు, అధికార పార్టీ నేతలు వాటాలు పంచుకునే ప్రజాస్వామ్యం అడ్డుకోవాల్సిన ఎస్ఈసీ కూడా పచ్చముఠాలో చేరిన ప్రజాస్వామ్యం, ఐదేళ్ల మా పాలనలో సుస్థిరంగా, శాంతియుతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు రక్తపు మరకలు అంటించి, వ్యవస్థలను భ్రష్టుపట్టించిన ప్రజాస్వామ్యం అని చెప్పారు.

మహిళల భద్రతకు రూ.30 లక్షల విరాళం అందించిన శ్రీ కార్తికేయ ఫార్మా

హైదరాబాద్, నవంబర్ 21:(ప్రజా యుద్ధ నౌక):మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా శ్రీ కార్తికేయ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ)కు రూ.30 లక్షల విరాళాన్ని అందించింది. ఈ మొత్తాన్ని కౌన్సిల్‌కు చెందిన మహిళా ఫోరమ్ కార్యకలాపాల కోసం అందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ నాయకత్వంలో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రజా–ప్రైవేటు భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ నగరంలో భద్రతను బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోలీసింగ్ కార్యక్రమాలు, సమాజ భద్రతకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రైవేటు సంస్థల సహకారాన్ని సమీకరిస్తోంది.

ఈ నేపథ్యంలో శ్రీ కార్తికేయ ఫార్మా సంస్థ అందించిన రూ.30 లక్షల విరాళం మహిళల భద్రతకు సంబంధించిన కార్యక్రమాలకు తోడ్పడనుంది. మహిళల రక్షణ, భద్రతపై అవగాహన పెంపొందించడం, సమాజంలో భద్రతా చర్యలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ఇటువంటి భాగస్వామ్యాలు దోహదపడనున్నాయి.

ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

ఎన్నికల ఫలితాలపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానిక
ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి రుజువు చేసిందని స్పష్టం చేశారు. ఎన్నికలు జరగకుండా ఆపేందుకు కోర్టుల్లో 63 పిటిషన్లు వేసి, బీసీ రిజర్వేషన్లు, డీలిమిటేషన్ పేరిట అడ్డంకులు సృష్టించారని, హింసకు పాల్పడుతూ ఎదురు ఫిర్యాదులు చేసిన వైసీపీ డ్రామాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదని సీఎం మండిపడ్డారు.

కూటమికి తిరుగులేని ప్రజాదరణ:

ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా, పోస్టల్ బ్యాలెట్ అయినా ప్రజల తీర్పు కూటమికే అనుకూలంగా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక పోరులో కూటమి అపూర్వ విజయం సాధించిందని గణాంకాలతో వివరించారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో 96.42 శాతం స్ట్రయిక్ రేట్, మండల పరిషత్‌లలో 93.15 శాతం, మున్సిపల్ ఎన్నికల్లో 94 శాతం స్ట్రయిక్ రేట్‌ను కూటమి దక్కించుకుందని వెల్లడించారు.
2024 సార్వత్రిక ఎన్నికల్లో 39.81 శాతంగా ఉన్న వైసీపీ ఓటు బ్యాంకు, ప్రస్తుత స్థానిక ఎన్నికల్లో 33.56 శాతానికి పడిపోయిందని, ఏకంగా 6.25 శాతం ఓట్లు ఆ పార్టీకి తగ్గాయని తెలిపారు. కూటమికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆదరణ మరింత పెరిగిందని, ఈ ఘన విజయంతో రాష్ట్రంలో 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్' ఏర్పాటైందని సీఎం పేర్కొన్నారు.

సామాన్య కార్యకర్తలు, విద్యావంతులకే జెడ్పీ పీఠాలు:

రాజకీయాల్లో కుటుంబ పాలన, ధన ప్రభావానికి తావులేకుండా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలను, విద్యావంతులను ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టామని సీఎం వివరించారు. జనాభా దామాషా పద్ధతిన అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సమన్యాయం కల్పించామన్నారు.కర్నూలు జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌గా 25 ఏళ్లకే ఎంబీబీఎస్ పూర్తి చేసిన షేక్ షాదికను, గంపలగూడెం జెడ్పీటీసీగా ఎంటెక్ చదివిన ఎస్సీ యువతి కోట పుల్లమ్మను గెలిపించుకున్నామని చెప్పారు. మొత్తం 22 జెడ్పీ చైర్‌పర్సన్ స్థానాల్లో 12 మహిళలకే ఇచ్చామని, వీరిలో 14 మంది ఉన్నత విద్యావంతులు ఉన్నారని తెలిపారు. అలాగే 20 జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ స్థానాల్లో 11 మహిళలకు కేటాయించగా అందులో 17 మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లేనని వివరించారు.

మత్స్యకారులకు భరోసా

అమరావతి, భీమోదయం: అలలతో పోరాటం.. ఆటుపోట్లతో సహవాసం.. ప్రాణాలను పణంగా పెట్టి సాగించే వేట.. రెక్కల కష్టాన్నే నమ్ముకుని జీవించే గంగపుత్రుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మత్స్యకారులు, ఆక్వా రైతులు, మత్స్యరంగంపై ఆధారపడిన కుటుంబాలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి ఉన్న 1,053 కిలోమీటర్ల సముద్ర తీరం అపారమైన మత్స్య సంపదకు నిలయమని, లక్షలాది కుటుంబాలకు జీవనాధారమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారుల సంక్షేమం, ఆక్వా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

వేట నిషేధ సమయంలో రూ.268.60 కోట్ల ఆర్థిక భరోసా:

వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకారులకు గతంలో రూ.10 వేలుగా ఉన్న సహాయాన్ని రూ.20 వేలకు పెంచామని మంత్రి తెలిపారు. 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా 2026-27లో తొలి విడతగా 1,28,388 కుటుంబాలకు రూ.256.776 కోట్లు విడుదల చేయగా, రెండో విడతలో మరో 5,910 కుటుంబాలకు రూ.11.82 కోట్లు మంజూరు చేశామన్నారు. మొత్తంగా 1,34,298 కుటుంబాలకు రూ.268.60 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించేలా చర్యలు చేపట్టామని వివరించారు. సంప్రదాయ మత్స్యకారుల హక్కులను దెబ్బతీసిన జీవో 217ను రద్దు చేసి సహకార సంఘాల ప్రయోజనాలను పరిరక్షించామని చెప్పారు. మత్స్యకారుల జీవనోపాధికి భంగం కలిగించే నిర్ణయాలను సహించబోమని స్పష్టం చేశారు.ం

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

హైదరాబాద్, నవంబర్ 21(ప్రజా యుద్ధ నౌక):తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, వెబ్‌సైట్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నిర్ణయించింది. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో కమిటీ సమావేశం నిర్వహించారు.కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, శ్యాం మోహన్ పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఇప్పటికే వివిధ యూనివర్సిటీల ఉద్యమకారులు, కళాకారులు, సబ్బండ వర్గాలతో జరిపిన సంప్రదింపులు, ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, వాటి పురోగతిని కమిటీ సమీక్షించింది. గుర్తింపు ప్రక్రియను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన తదుపరి చర్యలపై సభ్యులు చర్చించారు.ఉద్యమకారుల వివరాల నమోదు, గుర్తింపు ప్రక్రియ కోసం ఏర్పాటు చేయనున్న ప్రత్యేక వెబ్‌సైట్ ప్రస్తుత స్థితిగతులు, ప్రారంభ గడువు, వెబ్‌సైట్ ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కీలకంగా చర్చించారు. వెబ్‌సైట్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ అభిప్రాయపడింది.

కాంగ్రెస్‌కు రాజీనామా..

హైదరాబాద్, నవంబర్ 21

ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల సందడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖైరతాబాద్ నాయకుడు ప్రవీణ్, సోమాజిగూడకు చెందిన శ్రీనాథ్ తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు భారీ ర్యాలీలుగా బయలుదేరారు. ఈ ర్యాలీలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌తో కలిసి ప్రారంభించారు.ఖైరతాబాద్‌లోని బడా గణేష్ సెంటర్ వద్ద ప్రవీణ్ నాయకత్వంలోని ర్యాలీని, సోమాజిగూడలోని మలబార్ గోల్డ్ షోరూమ్ వద్ద శ్రీనాథ్ నాయకత్వంలోని ర్యాలీని తలసాని శ్రీనివాస్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఇరు ప్రాంతాల నుంచి బయలుదేరిన ర్యాలీలు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అనుచరులతో తెలంగాణ భవన్‌కు చేరుకున్నాయి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, రాంరెడ్డి, గజ్జెల నగేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పులి కదలికలపై నిరంతర నిఘా

అమరావతి, ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు పరిసరాల్లోని అటవీ ప్రాంతాల్లో తిరుగుతూ, ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్న పులిని సురక్షితంగా పట్టుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పులి కదలికలపై నిరంతరం నిఘా పెడుతూ, ప్రజల భద్రత భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అధునాతన సాంకేతికతతోపాటు ఇతర రాష్ట్రాల నిపుణుల సహకారం తీసుకోవాలని అటవీశాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. పీసీసీఎఫ్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ స్వీయ పర్యవేక్షణలో ఆపరేషన్ నిర్వహించాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్న నేపథ్యంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ప్రస్తుత పరిస్థితిపై సమీక్షించారు. పులి కదలికలు, దాని సంచార ప్రాంతాలు, ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, పులి సంచార మార్గాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ సమాచారాన్ని పరిసర గ్రామాల ప్రజలకు చేరవేయాలి. స్థానిక అటవీ శాఖ బృందాలతో సమన్వయం చేసుకుంటూ హనుమాన్ బృందాలతో విస్తృతంగా గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పులి కదలికలను మరింత సమర్థవంతంగా గుర్తించేందుకు థర్మల్ డ్రోన్లు,

ఏఐ ఆధారిత కెమెరా ట్రాప్‌లు, ఇతర ఆధునిక సాంకేతిక పరికరాలను విస్తృతంగా వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌ను పీసీసీఎఫ్, చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్, ఇతర అటవీ శాఖ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో చేపట్టే చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. పులి సంచరిస్తున్న ప్రాంతానికి సమీపంలోని గ్రామాల్లో ప్రజల భద్రతకు తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు, పశువుల కాపరులు, స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా అవసరమైన సూచనలు చేయాలన్నారు. వన్యప్రాణి సంరక్షణ నిబంధనలు, నిర్దేశిత ప్రోటోకాల్స్‌ను పాటిస్తూ, అనుభవజ్ఞులైన వన్యప్రాణి నిపుణుల సహకారంతో పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ప్రజలకుగానీ, పులికిగానీ ఎలాంటి హాని కలగకూడదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజల ప్రాణరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, పులి సంరక్షణను కూడా బాధ్యతగా తీసుకుని జాగ్రత్తగా, సమన్వయంతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు కలగకుండా అన్ని చర్యలను, అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాల కానుక!



అమరావతి, నవంబరు 21: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఓ భక్తుడు అపూర్వమైన కానుకను సమర్పించేందుకు సిద్ధమయ్యారు. ఏడుకొండల వాడిపై తనకున్న అపారమైన భక్తిని చాటుకుంటూ ఏకంగా 121 కిలోల బంగారంతో తయారు చేయించిన ఆభరణాలను స్వామివారికి కానుకగా అందించనున్నారు. ఈ బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.150 కోట్ల నుంచి రూ.160 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మొత్తం 9 సెట్లుగా రూపొందించిన 45 రకాల బంగారు ఆభరణాలను స్వామివారి సేవలో సమర్పించేందుకు భక్తుడు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఈ భారీ కానుక సమర్పణకు సంబంధించి ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులతో సదరు భక్తుడు సంప్రదింపులు పూర్తి చేసినట్లు సమాచారం. ఈ నెల 26వ తేదీన తిరుమలలోని శ్రీవారి సన్నిధిలో టీటీడీ అధికారులకు ఈ బంగారు ఆభరణాలను అధికారికంగా అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు, ప్రక్రియలపై టీటీడీతో చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. 121 కిలోల బంగారంతో తయారు చేసిన 45 ఆభరణాలు, 9 సెట్లుగా స్వామివారికి చేరనుండటంతో ఈ కానుకకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది.

నెల్లూరు జిల్లాలో తీవ్ర విషాదం..

అన్న మరణాన్ని తట్టుకోలేక చెల్లెలు మృతి



నెల్లూరు, నవంబరు 21: జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అన్న మరణవార్తను తట్టుకోలేక చెల్లెలు కూడా ప్రాణాలు విడిచిన విషాద సంఘటన రెండు గ్రామాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే అన్నాచెల్లెళ్లు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు.. బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పొదలకూరు మండలం చెర్లోపల్లికి చెందిన ప్రభాకర్ నాయుడు (65) శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం ప్రభాకర్ నాయుడు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో మనుబోలు మండలం గొట్లపాలెంకు చెందిన ఆయన చెల్లెలు విమలమ్మ (50) అన్న అంత్యక్రియలకు హాజరయ్యారు. ఎంతో ఆప్యాయంగా ఉండే అన్నను కోల్పోయిన బాధతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య అన్నకు తుది వీడ్కోలు పలుకుతున్న సమయంలోనే ఈ విషాదం చోటుచేసుకోవడం అందరినీ కలచివేసింది.

అన్నకు అంతిమ వీడ్కోలు పలుకుతుండగానే చెల్లెలి మృతి..

అన్న అంత్యక్రియలు జరుగుతున్న సమయంలో విమలమ్మ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండెపోటు రావడంతో అక్కడున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్పందించిన వారు ఆమెను చికిత్స నిమిత్తం పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విమలమ్మ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో అప్పటివరకు అన్న మృతితో విషాదంలో ఉన్న కుటుంబంలో మరో పెను విషాదం అలుముకుంది. ఒకవైపు అన్న మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తుండగా, మరోవైపు చెల్లెలు కూడా ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ఏపీలో అధికార పార్టీ దౌర్జన్యం..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మున్నెన్నడు లేని విధంగా దౌర్జన్యాలు పెరిగిపోయాయని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల కంటే పోలీసులు బెదిరింపు రాజకీయాలకే పాల్పడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.

ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాల్సిన ఎన్నికల్లో నాలుగు రెట్ల దౌర్జన్యం పెరిగిందని, ఎన్నికలు కచ్చితంగా చంద్రబాబుకు మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు.ఏపీలో ఓటు హక్కు కోసం ఎన్నికల నిర్వహణపై ప్రజలు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డబ్బులు చెల్లిస్తే ఓటు వేసే సంస్కృతిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. విష సంస్కృతి తరిమి కొట్టేందుకు ప్రజలను చైతన్య చేస్తామని వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపాలనలో అన్ని రంగాలు దెబ్బ తిన్నాయని ఆయన పేర్కొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే....అద్భుతమైన భవనాలను నిర్మిస్తాం

18 ఏళ్లు నిండిన భారతీయులందరికీ ఓటు హక్కు కల్పించాలా? వద్దా?

సర్ పేరుతో ఓటర్ జాబితాను ప్రక్షాళన చేస్తుంటే కాంగ్రెస్ కు వచ్చిన ఇబ్బంది ఏమిటి?

కరీంనగర్ పద్మశాలి సంఘం నేతల సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్న

23న నితిన్ నబిన్ పర్యటనకు తరలిరావాలని పిలుపు

కరీంనగర్ జిల్లా నవంబర్ 21

బీజేపీ అధికారంలోకి వస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలకు పూర్తి స్థాయిలో అద్భుతమైన రీతిలో శాశ్వతమైన భవనాలను నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. దీంతోపాటు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా గుడి, బడి ఆసుపత్రులను నిర్మించడంతోపాటు కార్పొరేట్ స్థాయిలో అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలందరికీ విద్య, వైద్య సేవలను అందిస్తామని చెప్పారు. ఈరోజు కరీంనగర్ లోని పద్మశాలి సంఘం భవనం పై అంతస్తు భాగంలో నూతనంగా నిర్మించిన గదులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పద్మశాలీ కుల సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ "అధికారంలో లేకపోయినా ఎంపీ లాడ్స్ నిధులతో పద్మశాలి సంఘం భవనానికి సాయం చేసిన. దీంతోపాటు అన్ని కుల సంఘాలకు సాయం చేసిన. వీలైనంత కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతోపాటు గుడి, బడి, ఆసుపత్రి సేవలకే నేను అత్యధిక ప్రాధాన్యతినిస్తున్నా. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కుల సంఘాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు నియోజకవర్గ పరిధిలో అర్హులైన వారందరికీ ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్య సేవలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనలో తెలంగాణ పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలి మాటలకే





పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. సర్ పైనా లేనిపోని రాద్ధాంతం చేస్తున్నా యన్నారు. "చనిపోయిన ఓటర్ల పేర్లను తొలగి చాలా? వద్దా? విదేశీ అక్రమ చొరబాటుదారుల ఓట్లను తొలగించాలా? వద్దా? రెండు, మూడేసి ఓట్లున్న వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించాలా? వద్దా? 18 ఏళ్లు నిండిన భారతీయులందరికీ ఓటు హక్కు కల్పించాలా? వద్దా? సర్ పేరుతో ఓటర్ జాబితాను ప్రక్షాళన చేస్తుంటే కాంగ్రెస్ కు వచ్చిన ఇబ్బంది ఏమిటి?"అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో 'సర్' పై వాస్తవాలను వివరించేందుకు ఈనెల 23న బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ కరీంనగర్ విచ్చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మహా పాదయాత్రకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'పెళ్లిళ్లు చేసుకుని ఎక్కువ మంది పిల్లలను కనండి'..



రానున్న పదేళ్లలో ప్రపంచంలో అతిపెద్ద మతంగా ఇస్లాం అవతరించనుందని ఇటీవల వచ్చిన ఓ నివేదికపై వైట్‌హౌస్ మాజీ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పందించారు. ఈ నివేదిక నేపథ్యంలో క్రిస్టియన్ జనాభా పెరుగుదలకు సంబంధించి ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పెళ్లిళ్లు చేసుకొని ఎక్కువ మంది పిల్లలను కనాలని అమెరికా యువత కు పిలుపునిచ్చారు. క్రైస్తవాన్ని అధిగమించి 2035 కల్లా ప్రపంచంలో అతిపెద్ద మతంగా ఇస్లాం అవతరించనుందని 'ఫ్యూ రిసెర్చ్ సెంటర్ గ్రావ =వంఘుతీఘిష్ట జవత్‌వతీ' అంచనా వేసింది. ఇస్లాం, క్రైస్తవం రెండు మతాల్లో జనాభా పెరుగుతున్నప్పటికీ ముస్లింల జనాభా చాలా వేగంగా పెరుగుతున్నదని ఆమె చెప్పారు. దీనికి సంబంధించి వాషింగ్టన్ పోస్ట్‌లో వచ్చిన కథానాన్ని లీవిట్ ప్రస్తావించారు. ఎక్కువ మంది పిల్లలను కనాలని అమెరికా యువతను కోరారు. పిల్లలకు అమెరికాపట్ల ప్రేమను పెంపొందించాలని సూచించారు.కాగా, కరోలిన్ లీవిట్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వస్తున్నది. కొందరు నెటిజన్‌లు ఆమె అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారు. మరికొందరు సోషల్ మీడియా యూజర్లు మాత్రం అమెరికాలో పెరుగుతున్న జీవనవ్యయం వల్ల యువ కుటుంబాలు ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయని కామెంట్ చేశారు. పిల్లల పోషణ భారంగా మారిందనే పిల్లలను కనడానికి యువత భయపడుతోందని పేర్కొంటున్నారు.

ప్రకాశం జిల్లా ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ దిగ్భ్రాంతి



ప్రకాశం జిల్లా, నవంబరు 21 ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలోని పెళ్లూరు వద్ద రోడ్డుప్రమాదంలో నలుగురు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: సీఎం చంద్రబాబు

ప్రకాశం జిల్లా పెళ్లూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. తిరుపతి నుంచి బాపట్ల వస్తుండగా కల్వర్ట్‌ను పెళ్లి బృందం కారు ఢీకొందని అన్నారు. ఈ ఘటనలో ప్రవీణ్, వెంకట్రావు, సుజాత, సీతామహాలక్ష్మి మృతిచెందారని అధికారులు వివరించారు. గాయపడిన ఇద్దరికి ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోందని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తాజ్ సందర్శించవచ్చు..

పాక్ మంత్రికి అనుమతి



ఇంటర్నెట్ డెస్క్: ఆగ్రాలోని తాజ్ మహల్‌ను సందర్శించేందుకు పాకిస్తాన్ వాతావరణ శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే, ఢిల్లీలోని నిజాముద్దీన్ దర్గాను సందర్శించేందుకు మాత్రం అనుమతి నిరాకరించింది. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) నాగరికతల సంభాషణల వేదిక సదస్సులో పాల్గొనేందుకు మాలిక్ భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. తాజ్ మహల్‌తో పాటు నిజాముద్దీన్ దర్గాను సందర్శించేందుకు అంతకుముందు ఆయన అనుమతి కోరగా ప్రభుత్వం నిరాకరించింది. ప్రస్తుతం తాజ్‌ను సందర్శించేందుకు మాత్రమే ఆయనకు అనుమతి ఇచ్చింది. అలాగే హుమాయున్ సమాధి, ఢిల్లీ హాట్ సహా ఢిల్లీలోని వివిధ చారిత్రక ప్రాంతాల సందర్శనకూ ఆయనకు క్లియరెన్స్ లభించింది. దీంతో మాలిక్ నేతృత్వంలోని బృందం ఆ ప్రాంతాలను సందర్శించనుంది.గతంలో సింధూ జలాల ఒప్పందంపై కామెంట్లు చేసిన తర్వాత ఎస్‌సీఓ నాగరికతల సంభాషణల సదస్సులో పాల్గొనేందుకు మాలిక్.. భారత్ వచ్చారు. గత మూడేళ్లలో ఒక పాకిస్తానీ మంత్రి మన దేశాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి. శుక్రవారం సదస్సు ప్రారంభమైన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లే విషయంలో చేసే అన్ని ప్రయత్నాలకు పాక్ మద్దతు ఇస్తుందని ఆయన చెప్పారు. భారత్‌కు ఇక ఫిర్యాదులు ఉండవని, ఇకపై రెండు దేశాల మధ్య పర్యటనలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్‌సీఓ సభ్య దేశాల మధ్య మెరుగైన సంబంధాల కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా సభ్య దేశాలు పాటుపడతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో వైసీపీ ఓటమిని..

బొత్స జీర్ణించుకోలేకపోతున్నారు: చిన్న శ్రీను



విజయనగరం, నవంబరు 21

: మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణపై జడ్పీ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నేత చిన్న శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపైన బొత్స ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (శనివారం) విజయనగరం జిల్లా వేదికగా చిన్న శ్రీను మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో వైసీపీ ఓటమిని జీర్ణించుకోలేక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు.


ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎన్నికలు..


ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని చిన్న శ్రీను స్పష్టం చేశారు. బీసీలపై ప్రేమ వలకబోస్తున్న బొత్స.. నగరపాలక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. బొబ్బిలి మున్సిపాలిటీలో ఎందుకు బీసీలకు టిక్కెట్ ఇవ్వలేకపోయారని నిలదీశారు. చట్టాలు, న్యాయస్థానంపై వైసీపీకి గౌరవం లేదని దుయ్యబట్టారు. వెనకబడిన వర్గాలపై ఆయనకు ప్రేమ ఉందో, లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల కోసమే టీడీపీ పుట్టిందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే తాము పని చేస్తున్నామని చిన్న శ్రీను పేర్కొన్నారు.

పోలీసు, ఎన్నికల యంత్రాంగం అండతో అక్రమాలు!..

● స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వైఎస్సార్‌సీపీ నేతల ధ్వజం..

● అనంతపురం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు.. రాబోయే పంచాయతీ ఎన్నికలైనా నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్..





ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21,:స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి నాయకులు పోలీసు, ఎన్నికల యంత్రాంగం అండతో అక్రమాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. నామినేషన్ల అడ్డగింత నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకె శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, వై. వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య తదితరులు జిల్లా ఎస్పీ జగదీశ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు అక్రమాలంటూ ఆరోపణలు..ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, పోలింగ్ సమయంలో రిగ్గింగ్‌కు పాల్పడటం, కౌంటింగ్ కేంద్రాల్లో గెలిచిన అభ్యర్థులను ఓడినట్లు ప్రకటించి ఫలితాలను తారుమారు చేస్తున్నారని నాయకులు ఆరోపించారు.కళ్యాణదుర్గం, శింగనమల, తాడిపత్రి, గుంతకల్లు ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.తాడిపత్రిలో పెట్రోల్ బాంబుల దాడులపై ఆగ్రహం..తాడిపత్రిలో పెట్రోల్ బాంబులతో దాడులు చేసి వాహనాలు, ఇళ్లను ధ్వంసం చేసినా పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆరోపించారు.నాలుగు కార్లు, 15 ద్విచక్ర వాహనాలను తగులబెట్టిన ఘటనల్లో బాధితులపైనే కఠిన కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై ఆంక్షలు విధిస్తూ, దాడులకు పాల్పడిన వారికి స్వేచ్ఛనిస్తున్నారని విమర్శించారు.మహిళలు, పిల్లలపై దాడులు చేశారంటూ విమర్శలు..శింగనమల ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా మహిళలు, పిల్లలపై దాడులు జరిగాయని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆరోపించారు. మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన ఎన్నికల ప్రక్రియను 1.20 గంటలకే ముగించారని, ఎన్నికల అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శిం చారు.అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో ఫలితాలు మార్చారంటూ ఆరోపణ..కళ్యాణదుర్గంలో పోలీసు అధికారుల సమక్షంలోనే 38 ఎంపీటీసీ, నాలుగు జెడ్పీటీసీ స్థానాల ఫలితాలను తారుమారు చేశారని మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆరోపించారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థులను అడ్డుకోవడం, కౌంటింగ్ కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడటం వంటి ఘటనలపై విచారణ జరపాలని కోరారు. ఎన్నికల వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు వ్యవహరించాలని సూచించారు.ప్రలోభాలు, బెదిరింపులతో ఎన్నికలంటూ ధ్వజం..గుంతకల్లు నియోజకవర్గంలో ఏకగ్రీవాల పేరుతో అభ్యర్థులకు భారీగా డబ్బు ఆశ చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. గ్రామాలకు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఇస్తామంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నారని, గంజాయి ముఠాలతో అభ్యర్థులను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. నామినేషన్ల తిరస్కరణ, అభ్యర్థుల కుటుంబ సభ్యులకు బెదిరింపులపై విచారణ జరపాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు.పంచాయతీ ఎన్నికలైనా ప్రశాంతంగా జరగాలి..ఎన్నికల అక్రమాలను చిత్రీకరించేందుకు వెళ్లే మీడియా ప్రతినిధులను అడ్డుకోవడం పత్రికా స్వేచ్ఛకు విఘాతమని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి బెదిరింపులు, దాడులు, అక్రమాలకు తావులేకుండా పటిష్ట భద్రత కల్పించాలని కోరారు. పోలింగ్ నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించి, తప్పులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

ఎంపీ అవినాష్‌రెడ్డి కాన్వాయ్‌పై దాడి ఘటనపై వైఎస్సార్‌సీపీ నేత ఖండన..

ప్రతిపక్ష అభ్యర్థులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందా? నిష్పక్షపాత విచారణ జరపాలని డిమాండ్..




ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21,
కడప జిల్లా సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరు వద్ద ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కాన్వాయ్‌పై రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి జరిగిందన్న వార్తలను వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు రుద్ర సేనారెడ్డి తీవ్రంగా ఖండించారు.వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమానికి వెళ్తున్న ఎంపీ కాన్వాయ్‌పైనే దాడి జరిగిందన్న ఆరోపణలు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ ఘటనకు బీటెక్ రవి అనుచరులు పాల్పడ్డారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.దాడికి పాల్పడిన వారిని ఆధారాలతో గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందన్నారు.

ప్రతిపక్షాలకు రాజకీయంగా పోటీపడే హక్కు లేదా?..ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని రుద్ర సేనారెడ్డి పేర్కొన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్లే అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.అధికారంలో ఉన్న పార్టీతో రాజకీయంగా విభేదించినంత మాత్రాన ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల హక్కులకు భంగం కలగకూడదని స్పష్టం చేశారు.తమ పార్టీ కార్యకర్తల సంయమనాన్ని బలహీనతగా భావించవద్దని, రాజకీయంగా ఎదుర్కొనే శక్తి, సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.హింసకు దూరంగా ఉంటూ చట్టాన్ని గౌరవించడం తమ విధానమని పేర్కొన్నారు.
సామాన్య అభ్యర్థులకు భద్రత కల్పించాలి..ఒక ఎంపీ కాన్వాయ్‌పై దాడి జరిగిందన్న ఆరోపణలే ఆందోళన కలిగిస్తుంటే, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే సామాన్య అభ్యర్థుల భద్రత పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లే ప్రతి అభ్యర్థికి ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అవకాశం కల్పించాలని కోరారు.ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల సంఘం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.ఐదు ప్రధాన డిమాండ్లు..ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కాన్వాయ్‌పై జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దాడిపై సమగ్ర విచారణ జరపాలని, ఘటనలో పాల్గొన్న వారిని ఆధారాలతో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులందరికీ తగిన పోలీసు భద్రత కల్పించాలని, ఎన్నికల సమయంలో బెదిరింపులు, దాడులు, అడ్డంకులు లేకుండా ఎన్నికల సంఘం పర్యవేక్షణ పెంచాలని కోరారు. పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణే లక్ష్యం..
అధికారం, పదవులు శాశ్వతం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రం శాశ్వతంగా కొనసాగాలని రుద్ర సేనారెడ్డి పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టి ఎన్నికల్లో విజయం సాధించాలనే ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజల తీర్పును గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని తెలిపారు.దాడులు, బెదిరింపులతో ప్రజాస్వామ్య హక్కులను అణచివేయలేరని, తమ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చట్టబద్ధం గా, శాంతియుతంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని కల్లూరు రుద్ర సేనారెడ్డి స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిస్తే రూ.25 వేల బహుమతి!..

ప్రాణాలు కాపాడిన వారికి 'రాహ్-వీర్' గుర్తింపు.. సహాయం చేసేవారికి చట్టపరమైన రక్షణ..

ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆదుకోవడానికి ముందుకు వచ్చే వారికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రూ.25 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందించేలా 'రాహ్-వీర్' పథకాన్ని అమలు చేస్తోంది. ప్రమాద సమయంలో మానవత్వంతో స్పందించే పౌరులను ప్రోత్సహించడం, పోలీసు లేదా న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవుతాయనే భయాన్ని తొలగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.
ప్రాణాలు కాపాడే కీలక సమయం..ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను కీలక సమయంగా పరిగణిస్తారు. ఈ సమయంలో క్షతగాత్రులకు వైద్యం అందితే ప్రాణాలు నిలిచే అవకాశాలు పెరుగుతాయి.అయితే పోలీసు విచారణలు, కోర్టు వ్యవహారాల భయంతో చాలామంది ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి వెనుకడుగు వేస్తుంటారు.అలాంటి భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం మంచి మనసుతో సహాయం చేసే పౌరులకు చట్టపరమైన రక్షణ కల్పిస్తోంది.రూ.25 వేల నగదు బహుమతి..ప్రమాద బాధితుడికి తక్షణ సహాయం అందించి, కీలక సమయంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన అర్హులైన వ్యక్తికి ఒక్కో ఘటనకు రూ.25 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రం అంది స్తారు. ఒకే ప్రమాదంలో పలువురు సహాయం చేసిన ట్లయితే బహుమతి మొత్తాన్ని వారికి సమానంగా పంచుతారు. ఒక వ్యక్తికి ఏడాదిలో గరిష్ఠంగా ఐదు ఘటనలకు మాత్రమే ఈ బహుమతి వర్తిస్తుంది.దోశస్థాయిలో అత్యుత్తమ సేవలు అందించిన పది మందికి ఏడాదికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ప్రత్యేక పురస్కారాలు కూడా అందించే నిబంధన ఉంది.సహాయం చేసేవారికి చట్టపరమైన రక్షణ..ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిని అనవసరంగా వేధించరాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వారి ఇష్టానికి వ్యతిరేకంగా వ్యక్తిగత వివరాలు వెల్లడించమని బలవంతం చేయడం, అనవసరంగా నిర్బంధించడం లేదా చట్టపరమైన ఇబ్బందులకు గురిచేయడం కుదరదు.సహాయం చేసిన వ్యక్తి గౌరవం, గోప్యతను కాపాడాల్సి ఉంటుంది.ఎవరు అర్హులు?..మోటారు వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడికి ప్రమాదం జరిగిన వెంటనే సహాయం చేసి, స్వచ్ఛందంగా ఆసుపత్రి లేదా గాయాల చికిత్స కేంద్రానికి తరలించిన వారు ఈ పథకానికి అర్హులు. బాధితుడికి పెద్ద శస్త్రచికిత్స అవసరమవడం, కనీసం మూడు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందడం లేదా మెదడు, వెన్నెముకకు గాయాలవడం వంటి



నిర్దేశిత వైద్య ప్రమాణాలు కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అర్హతను సంబంధిత జిల్లా స్థాయి పరిశీలన కమిటీ నిర్ధారిస్తుంది.బహుమతి ఎలా అందుతుంది?..ప్రమాదం జరిగిన వెంటనే 108 లేదా 112కు సమాచారం అందించాలి. బాధితుడికి సాధ్యమైనంత త్వరగా వైద్య సహాయం అందేలా చూడాలి.ఆసుపత్రికి తరలించిన వ్యక్తి తన వివరాలను ఆసుపత్రి సిబ్బంది లేదా పోలీసులకు తెలియజేయవచ్చు. అనంతరం సంబంధిత అధికారులు ఘటన వివరాలను పరిశీలించి, జిల్లా స్థాయి కమిటీ ద్వారా అర్హతను నిర్ధారిస్తారు. ఎంపికైన వారి వివరాలను సంబంధిత వేదికలో నమోదు చేసిన తర్వాత రాష్ట్ర రవాణా శాఖ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాకు బహుమతి జమ చేస్తారు. వివరాలు నమోదు చేసిన ఏడు రోజుల్లోగా చెల్లింపు చేయాలని మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి.మానవత్వమే నిజమైన సేవ.
.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సకాలంలో అందించే చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి తీరని నష్టాన్ని తప్పించవచ్చు. ప్రమాదాన్ని చూసి వెళ్లిపోకుండా, భద్రతను పాటిస్తూ బాధితుడికి సహాయం చేయాలని
అధికారులు, రహదారి భద్రతా నిపుణులు సూచిస్తున్నారు. ప్రాణాలను కాపాడే ప్రతి పౌరుడిని ప్రోత్సహించడమే రాహ్-వీర్ పథకం లక్ష్యం.సహాయం చేయండి.. ప్రాణాలు కాపాడండి.. రాహ్-వీర్‌గా గుర్తింపు పొందండి!..

పెళ్లింట పెను విషాదం.. రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి!..

- వివాహమైన రెండో రోజే ఘోర ప్రమాదం..
- పెళ్లికొడుకు క్షేమం, వధువుకు తీవ్ర గాయాలు..
- ఆనందంతో కళకళలాడిన కుటుంబంలో అంతులేని విషాదం..



ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21,
పెళ్లి వేడుకతో ఆనందోత్సాహాల్లో మునిగిన ఆ కుటుంబంలో రెండో రోజే విషాదం అలుము కుంది.బాపట్ల జిల్లా నరాలశెట్టివారిపాలెంకు చెందిన జంపాల వెంకట్రావు, సుజాత దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు
. ఈ దుర్ఘటనలో కారు నడుపుతున్న ప్రవీణ్‌తో పాటు మరో మహిళ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఒకే ప్రమాదంలో నలుగురు మృతి చెంద డంతో గ్రామంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.ఈ నెల 18న బాపట్లలోని కమ్మ కల్యాణ మండపంలో జంపాల కుటుంబంలో వివాహ వేడుక ఘనంగా జరిగింది. శ్రీతేజ, వధువు వివాహ బంధంతో ఒక్కటై కొత్త జీవితాన్ని ప్రారంభించారు. అయితే పెళ్లి సంబరాలు ముగిసి కుటుంబంలో ఆనందం వెల్లివిరుస్తున్న సమయంలోనే ఈ ఘోర ప్రమాదం చోటుచేసు కుంది.ప్రమాద సమయంలో పెళ్లికొడుకు శ్రీతేజ క్షేమంగా బయటపడగా, పెళ్లికూతురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. మరోవైపు జంపాల వెంకట్రావు, సుజాత దంపతులతో పాటు కారు డ్రైవర్ ప్రవీణ్, మరో మహిళ మృతి చెందినట్లు తెలుస్తోంది .ఒక్కసారిగా చోటుచేసుకున్న ఈ విషాదంతో నరాలశెట్టివారిపాలెంలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది. నిన్నటి వరకు పెళ్లి వేడుకలతో సందడిగా ఉన్న ఇంట్లో నేడు విషాదం నెలకొనడంతో బంధువులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు.

నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో బాల చెన్నయ్య..



మార్కాపురం జిల్లా బ్యూరో / నవంబర్ 21,
మార్కాపురం మండలం రాయవరంలోని స్వర్ణ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఎంపీడీవో బాల చెన్నయ్య పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లు, అవసరమైన సౌకర్యాలను అధికారులతో కలిసి తనిఖీ చేశారు.నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు.

నామినేషన్ల వేళ మాజీ మంత్రి విడదల రజిని హౌస్ అరెస్ట్..



ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21,
చిలకలూరిపేట నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి విడదల రజినిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.చిలకలూరిపేట పట్టణంలోని ఆమె నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించి, ఇంటి పరిసరాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఎన్నికల వేళ ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

కంభం జామియా మసీదులో వక్ఫ్ ఆస్తులపై తనిఖీలు..

- అద్దె షాపుల ఆదాయం, ఖర్చుల రికార్డులపై అధికారుల ఆరా..
-వక్ఫ్ ఛార్జీలు చెల్లించకపోవడంపై ఫిర్యాదు..
-త్వరలో చర్యలు తీసుకుంటాం ఇన్స్పెక్టర్ షేక్ సాజిద్..





మార్కాపురం జిల్లా బ్యూరో / నవంబర్ 21,
మార్కాపురం జిల్లా కంభం మండలంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై అధికారులు దృష్టి సారించారు. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ షేక్ సాజిద్ మండలంలోని పలు మసీదులను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ముఖ్యంగా కంభం జామియా మసీదుకు సంబంధించిన అద్దె షాపులు, వాటి ద్వారా వస్తున్న ఆదాయం, ఖర్చుల వివరాలను పరిశీలించారు.మసీదుకు కమిటీ లేదని, ఆదాయ వ్యయాల రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదని, వక్ఫ్ ఛార్జీలు సైతం చెల్లించడం లేదని షేక్ అజీజ్ బాషా ఫిర్యాదు చేసినట్లు ఇన్స్పెక్టర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో మసీదు పరిధిలోని అద్దె షాపుల వివరాలు, అద్దె వసూళ్లు, ఆదాయ వినియోగం, నిర్వహణ ఖర్చులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు.వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత తప్పనిసరని, ఆదాయ వ్యయాల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఇన్స్పెక్టర్ సూచించారు.తనిఖీల్లో గుర్తించిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, మసీదుల నిర్వహణలో పారదర్శకతకు అధికారులు చేపట్టనున్న తదుపరి చర్యలపై కంభంలో ఆసక్తి నెలకొంది.

ఘోర రోడ్డు ప్రమాదం.. ఇన్నోవా బోల్తా..

- ఇద్దరు మృతి.. ఐదుగురికి తీవ్ర గాయాలు..
- చిలకలూరిపేట నుంచి చీరాల బీచ్‌కు వెళ్తుండగా ప్రమాదం..



ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21, :బీచ్ సందర్శనకు వెళ్తున్న కుటుంబ సభ్యుల ప్రయాణంలో విషాదం చోటుచేసుకుంది.చిలకలూరిపేట నుంచి చీరాల బీచ్‌కు వెళ్తున్న ఇన్నోవా వాహనం కారంచేడు మండలం కుంకలమర్రు ఫ్లైఓవర్ వద్ద ప్రమాదానికి గురైంది.అదుపుతప్పిన వాహనం డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు చిలకలూరిపేట పట్టణంలోని ఒడ్డెపాలెంకు చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం చీరాల ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొంది.

టీ కొట్టు క్లీనర్ నుంచి కోట్ల వ్యాపార సామ్రాజ్య అధినేతగా..

శ్రీవారికి రూ.4.50 కోట్ల వజ్రఖచిత బంగారు యజ్ఞోపవీతం సమర్పించిన బాబురావు..

కష్టాల నుంచి ఎదిగి.. పేదలకు అండగా నిలుస్తూ.. భక్తితో ప్రత్యేక గుర్తింపు..

ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21,
కష్టాలను ఎదురించి, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం .హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రి సమీపంలో టీ దుకాణంలో క్లీనర్‌గా జీవితాన్ని ప్రారంభించిన బాబురావు, నేడు అదే దుకాణానికి యజమానిగా మారి, పలు వ్యాపార సంస్థలను స్థాపించే స్థాయికి ఎదిగారు.తాజాగా తిరుమల శ్రీవారికి సుమారు రూ. 4. 50 కోట్ల విలువైన వజ్రఖచిత బంగారు యజ్ఞోపవీతాన్ని సమర్పించడంతో ఆయన పేరు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.కష్టాల నుంచి విజయపథం..చిన్నతనంలోనే ఆదిలాబాద్ నుంచి ఉపాధి కోసం హైదరాబాద్ చేరుకున్న బాబురావుకు ప్రారంభంలో ఎన్నో కష్టాలు ఎదురయ్యాయి.టికెట్ లేకుండానే రైలులో ప్రయాణించి నగరానికి చేరుకున్న ఆయన, తొలుత ఓ వస్త్ర దుకాణంలో పనికి చేరారు.అక్కడ కేవలం 15 రోజులకే పని కోల్పోవడంతో నాంపల్లి రైల్వే స్టేషన్ వేదికగా జీవనం సాగించారు. అక్కడే ఉంటూ చిన్నచిన్న పనులు చేసుకుంటూ పొట్ట పోసుకున్నారు.అనంతరం నీలోఫర్ ఆసుపత్రి పక్కన ఉన్న టీ దుకాణంలో క్లీనర్‌గా చేరారు. పనిలో చురుకుదనం, నిజాయితీ, క్రమశిక్షణతో యజమాని నమ్మకాన్ని సంపాదించారు.క్లీనర్ నుంచి వెయిటర్‌గా, సూపర్‌వైజర్‌గా, టీ మాస్టర్‌గా అంచెలం చెలుగా ఎదిగారు.ఆయన పనితీరును గుర్తించిన యజమాని, ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ల విక్రయాలనే కొనసాగించాలనే షరతుతో దుకాణ బాధ్యతలను బాబురావుకు అప్పగించారు.
వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదుగుదల..యజమాని తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్న బాబురావు, టీ దుకాణాన్ని అభివృద్ధి చేశారు. అనంతరం మూడు బేకరీలను ఏర్పాటు చేయడంతోపాటు, నగరంలోని ఇతర ప్రాంతాల్లోనూ నీలోఫర్ టీ కేంద్రాలను విస్తరించారు. చిన్న ఉద్యోగిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, వ్యాపారవేత్తగా ఎదిగే స్థాయికి చేరుకుంది.
గతాన్ని మరచిపోని మనసు..ఎంత ఎదిగినా తన గతాన్ని బాబురావు మరచిపోలేదు.ఒకప్పుడు తాను ఎదుర్కొన్న ఆకలి బాధలు, ఆశ్రయం లేని రోజులు గుర్తుంచుకుని నీలోఫర్ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు, వారి సహాయకులకు అప్పుడప్పుడు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నారు.మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు సాయం అందిస్తున్నారు. గుప్తదానాలు చేస్తూ, సమీపంలోని ఆలయ నిర్వహణలోనూ తన వంతు బాధ్యత నిర్వహిస్తున్నారు.
శ్రీవారికి ప్రత్యేక కానుక..తిరుమల శ్రీవారిపై ఉన్న భక్తితో సుమారు రూ.4.50 కోట్ల విలువైన వజ్రాలతో పొదిగిన బంగారు యజ్ఞోపవీతాన్ని సమర్పించడం ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతంలో తిరుమల దర్శనానికి వెళ్లిన సమయంలో ఆలయంలో



యజ్ఞోపవీతం సమర్పించాలనే మాట తనకు వినిపించిందని, దానిని స్వామివారి ఆజ్ఞగా భావించి నెల రోజుల్లోనే ఈ కానుకను సిద్ధం చేయించి సమర్పించినట్లు బాబురావు వెల్లడించినట్లు సమాచారం.కోట్ల విలువైన కానుక కంటే, దాని వెనుక ఉన్న బాబురావు జీవిత ప్రయాణం, కష్టాల్లో నుంచి ఎదిగిన తీరు, పేదల పట్ల చూపుతున్న సేవాభావం ఇప్పుడు ఎక్కువగా చర్చకు వస్తున్నాయి. సంపాదనతో పాటు సేవాభావం, దైవభక్తి, తనను ఆదరించిన వారిపై కృతజ్ఞతను కొనసాగించడం ఆయన జీవిత ప్రయాణంలో ప్రత్యేకతగా నిలుస్తున్నాయి.

పందెం కోళ్ల దొంగతనం ఆరోపణ..

ఎరుకల యువకుడి అనుమానాస్పద మృతి!..

ఫామ్‌హౌస్‌లో సురేష్ మృతి.. దాడి చేసి హత్య చేశారంటూ ఆరోపణలు..
బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్..





ఏపీ స్టేట్ బ్యూరో / నవంబర్ 21,:పందెం కోళ్లను దొంగిలించా డనే అనుమానంతో ఓ ఎరుకల యువకు డిపై దాడి చేసి హత్య చేసినట్లు వస్తున్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. రాజమండ్రి విమానాశ్రయం సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో నందిగామ మండలం గోకరాజుపల్లె గ్రామానికి చెందిన తిమసర్తి సురేష్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం ఆందోళనకు దారితీసింది.పందెం కోళ్ల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో సురేష్‌పై దాడి చేసి ప్రాణాలు తీసినట్లు ఆరోపణలు వ్యక్తమవుత ున్నాయి.మృతదేహాన్ని మార్చురీలో ఉంచి, సురేష్ భార్యకు ఫోన్ చేసి మృతదేహాన్ని తీసుకెళ్లాలని సమాచారం ఇచ్చినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి .దొంగతనం ఆరోపణలు ఉన్నంత మాత్రాన ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రాణాలు తీసే అధికారం లేదని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.సురేష్ మృతికి గల అసలు కారణాలను వెలికితీసి, దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు. బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి..

● సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక భద్రత కల్పించాలిం..
● కలెక్టర్ విజయ సునీతకు వినతిపత్రం అందజేసిన కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్..



మార్కాపురం జిల్లా బ్యూరో / నవంబర్ 21,:
సర్పంచ్ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం మార్కాపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతను కలిసి వినతిపత్రం అందజేశారు.నవంబర్ 26న జరగనున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రతా బలగాలను మోహరించాలని కోరారు.ప్రతి పోలింగ్ కేంద్రం లోపల, బయట నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, జిల్లా స్థాయి నుంచి ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని ముఖ్య కూడళ్లు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను అడ్డుకోవాలని కోరారు.కూటమి పాలనలో ప్రతిపక్ష అభ్యర్థులు, ఓటర్లు బెదిరింపులు, దాడులు, రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని దద్దాల నారాయణ యాదవ్ తన వినతిపత్రంలో ఆరోపించారు.ఇటీవల నామినేషన్ల పరిశీలనలో ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణకు సంబంధించిన అంశాలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని, ప్రతి ఓటరు ఎలాంటి భయం లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కనిగిరి గ్రామీణ పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములకోట సర్పంచ్ అభ్యర్థిగా దుగ్గెంపూడి సుబ్బారెడ్డికి జంకె వెంకటరెడ్డి పూర్తి మద్దతు..

మార్కాపురం జిల్లా బ్యూరో / నవంబర్ 21, :మార్కాపురం నియోజకవర్గంలోని వేములకోట పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు ఊపందుకుంటున్నాయి.రానున్న పంచాయతీ ఎన్నికల్లో వేములకోట సర్పంచ్ అభ్యర్థిగా దుగ్గెంపూడి సుబ్బారెడ్డిని వైఎస్సార్‌సీపీ తరపున మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి బలపరిచారు.ఈ మేరకు సుబ్బారెడ్డి అభ్యర్థిత్వానికి తన మద్దతు ప్రకటించారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో సమష్టిగా పనిచేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.మాజీ ఎమ్మెల్యే మద్దతుతో వేములకోట పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో రాజకీయంగా కొత్త ఉత్సాహం నెలకొంది. రానున్న ఎన్నికల్లో గ్రామ ప్రజల మద్దతు కూడగట్టేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు.



వైద్య విద్యార్థినిని.. కాలేజీ క్యాంపస్ నుంచి కిడ్నాప్ చేసిన కుటుంబ సభ్యులు



బెంగళూరు: వైద్య విద్యార్థిని మతాంతర వ్యక్తిని ప్రేమించడంపై ఆమె కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. ఒక వాహనంలో ఆ మెడికల్ కాలేజీ క్యాంపస్‌కు చేరుకున్నారు. ఆ యువతిని బలవంతంగా వాహనంలోకి ఎక్కించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులపై కిడ్నాప్ కేసు నమోదైంది. (వీవఽఅఖ్షిశ్రీ హ్బఽవత్ ఖఅఽఅఖ్షజూజూవఽ) కర్ణాటకలోని మంగళూరులో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 19న సాయంత్రం వేళ కనచూర్ మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోకి థార్ వాహనం వచ్చింది. వైద్య విద్య చదువుతున్న విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా ఆ వాహనం వద్దకు ఈడ్చుకొని వచ్చారు. ఆమెను అందులోకి ఎక్కించుకుని తీసుకెళ్లారు. హిందూ మతానికి చెందిన వ్యక్తితో ఆ ముస్లిం యువతి ప్రేమలో ఉండటంతో ఆమె కుటుంబ సభ్యులు అసంతృప్తితో ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది.కాగా, మెడికల్ కాలేజీ క్యాంపస్ నుంచి విద్యార్థిని కిడ్నాప్ కావడం కలకలం రేపింది. ఆ కాలేజీ యాజమాన్యం దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ యువతిని క్యాంపస్ నుంచి బలవంతంగా తీసుకెళ్లిన ఆమె కుటుంబ సభ్యులపై పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

ఎమ్మెల్యే గంగులకమలాకర్



కరీంనగర్ జిల్లా నవంబర్ 21

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశించారు. కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి ధాన్యం విక్రయించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ ఎలా సాగుతున్నది, ధాన్యం అమ్ముకునేందుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులు రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి రావొద్దని సూచించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, 14 డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ రేణిగుంట రాజు చాంద్ పాషా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, సోమిరెడ్డి లచ్చిరెడ్డి పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బూత్‌ల బయట లాఠీఛార్జ్..

తాడేపల్లి: ఎన్నికలు జరిగిన తీరుపై చంద్రబాబు నాయుడు అన్యాయంగా, అక్రమంగా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. నామినేషన్ వేయడానికి వెళ్తుంటే కొట్టారని, నామినేషన్లు చించేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అంబటి రాంబాబు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు. బూత్‌ల బయట లాఠీఛార్జ్.. బూత్‌లలో రిగ్గింగ్ చేస్తున్నారని అంబటి మండిపడ్డారు.“చంద్రబాబు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం నడిబజారులో ఖూనీ అవుతోంది. టీడీపీ నేతల చేతుల్లో తన్నులు తిన్న నీలాంబరం చావుబతుకుల మధ్య ఉన్నాడు. నామినేషన్ విత్ డ్రాలు చేసుకునేలా కొడుతున్నారంటే ప్రజాస్వామ్యం ఉందా? వైఎస్సార్ తండ్రి రాజారెడ్డిని టీడీపీ గూండాలు చంపారు.రాజారెడ్డిని చంపిన గూండాలకు ఆశ్రయం ఇచ్చింది చంద్రబాబే. రాజారెడ్డిని హత్య చేసిన వారికి చట్టప్రకారం పోరాడి శిక్షపడేలా వైఎస్సార్ చేశారు. సడెన్‌గా చంద్రబాబు నాయుడికి మానవ సంబంధాలు గుర్తుకువచ్చాయి. ఏడున్నర కోట్ల స్కామ్ జరిగితే జనసేన నేతలు ఎందుకు మాట్లాడరు? ధరణి కృష్ణను మూడు రోజుల పాటు తిప్పి హింసించారని చెబుతున్నారు. ధరణికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ధరణి కృష్ణను హింసిస??తుంటే జనసేన నేతలు ఎందుకు స్పందించరు” అని అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను మళ్లీమళ్లీ వాడుతున్నారా..

వాటిపై టాయిలెట్ కుండీల కంటే ఎక్కువ బ్యాక్టీరియా ఉంటుందట..!



డ్యూటీలకు వెళ్లే ఉద్యోగులు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ఇతర పనులకు వెళ్లేవాళ్లు తమ వెంట వాటర్ బాటిల్స్‌లో నీళ్లు తీసుకెళ్తుంటారు. ఈ రోజు తీసుకెళ్లిన బాటిల్‌నే మరుసటి రోజు శుభ్రం చేసుకుని వాడుతుంటారు. అయితే ఇలా పునర్వినియోగించే మంచినీళ్ల బాటిళ్లపై మిలియన్ల కొద్ది బ్యాక్టీరియా ఉంటుందట. అది టాయిలెట్ కుండీలపై ఉండే బ్యాక్టీరియా కంటే 40 వేల రెట్లు అదనమట.

అమెరికాకు చెందిన ‘వాటర్ ఫిల్టర్ గురు.కామ్’ వివిధ రకాల బాటిల్ మూతల నుంచి నమూనాలను సేకరించి, పరిశోధించింది. ఈ పరిశోధనల్లో మంచి నీళ్ల బాటిళ్లపై గ్రామ్-నెగెటివ్ రాడ్స్ బాసిల్లస్ వంటి రెండు రకాల బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తించారు. గ్రామ్ నెగెటివ్ బ్యాక్టీరియావల్ల కలిగే ఇన్ఫెక్షన్‌తో యాంటీ బయోటిక్స్ పనిచేయకుండా పోతాయని, బాసిల్లస్ రకానికి చెందిన బ్యాక్టీరియా జీర్ణాశయ సంబంధిత సమస్యలకు కారణమవుతుందని పరిశోధకులు తెలిపారు.

ఇక పునర్వినియోగ మంచినీళ్ల బాటిళ్ల శుభ్రతను పరిశోధకులు ఇతర వస్తువులు, పాత్రలతో పోల్చారు. కిచెన్ సింక్‌తో పోలిస్తే మంచినీళ్ల బాటిల్‌పై రెండు రెట్లు అదనంగా బ్యాక్టీరియా ఉందట. ఇక కంప్యూటర్ మౌస్‌తో పోలిస్తే నాలుగు రెట్లు అదనంగా బ్యాక్టీరియా కనిపించిందట. అయితే బాటిళ్లపై అధిక సంఖ్యలో బ్యాక్టీరియా వృద్ధి చెందినప్పటికీ వాటిలో అన్నీ ప్రమాదకర ఇన్‌ఫెక్షన్ కారకాలు కావని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ వైద్య నిపుణులు వెల్లడించారు.

‘వాటర్ బాటిళ్ల కారణంగా అనారోగ్యానికి గురైన కేసుల గురించి నేను ఎప్పుడూ వినలేదు. అలాగే ట్యాప్ వాటర్‌లో కూడా బ్యాక్టీరియా ఉత్పత్తి కాదు. కానీ మనిషి నోటిలో ఉండే బ్యాక్టీరియాతోనే వాటర్ బాటిళ్లు కలుషితమయ్యే అవకాశం ఉంది’ అని వారు తెలిపారు. అయితే మంచి నీళ్ల కోసం పునర్వినియోగించే బాటిళ్లను రోజుకు ఒకసారి సబ్బు కలిపిన వేడి నీటితో శుభ్రం చేస్తే అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయని పరిశోధకులు చెబుతున్నారు.

రేవంత్ కూతురు కార్పొరేట్ స్కూల్స్..

పొంగులేటి కూతురేమో ఇంటర్నేషనల్ స్కూల్స్ : మన్నె క్రిశాంక్

సీఎం రేవంత్ రెడ్డి కూతురు నైమిష రెడ్డి కార్పొరేట్ స్కూల్స్‌ను చూసి మంత్రి పొంగులేటి కూతురు స్వప్ని రెడ్డి కూడా ఇంటర్నేషనల్ స్కూల్స్ కంపెనీ మొదలుపెట్టిందని బీఆర్ ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి కూతురు నైమిష రెడ్డి కార్పొరేట్ స్కూల్ గురించి అందరికి తెలిసిందే. రూ.2.50 లక్షలు ప్రతీ సంవత్సరం ఒక్క విద్యార్థి ఫీజు.. కొంపల్లిలో, కొల్లూరు, కోకాపేటలో రకరకాల నెట్ వర్క్ కార్పొరేట్ స్కూల్స్ నిర్మాణంలో జెట్ స్పీడులో ఉన్నాయి.. ఒక్కటంటే ఒక్క గురుకుల పాఠశాలవైపు రేవంత్ రెడ్డి పోరు.. అక్కడ ఫుడ్ పాయిజనింగ్ అయితుంటే.. విద్యార్థుల పురుగుల బువ్వ తింటుంటే, విద్యార్థులు, విద్యార్థినీలు ఆస్పత్రుల పాలవు తుంటే.. రేవంత్ రెడ్డికి పట్టింపు లేదన్నారు.మీరే నిర్మాణం చేయాల్నా.. మరి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏం చేయాలే.. డిఫెన్స్ చేసుకున్నవ్ నువ్విక్కడ.. మళ్లీ నీకొక్క స్కూల్ పెరుగుతుందని పొంగులేటి కూతురు కూడా స్కూల్ కంపెనీ మొదలుపెట్టింది.. జులై 2026 ఈ కంపెనీ మొదలైంది.. పొంగులేటి కూతురు స్వప్ని రెడ్డి పొంగులేటి ప్రీమా జుణఖ పేరు మీద ఇంటర్నేషనల్ స్కూల్స్ కంపెనీ పెట్టారు.. 2027 సెప్టెంబర్ నుంచి కొత్త స్కూల్ లాంచ్ అవుతుందట. ఇప్పటికే ప్రకటించేసిర్రు. సీఎం రేవంత్ రెడ్డి కూతురు నైమిష రెడ్డి కార్పొరేట్ స్కూల్స్‌ను చూసి మంత్రి పొంగులేటి కూతురు స్వప్ని రెడ్డి కూడా ఇంటర్నేషనల్ స్కూల్స్ కంపెనీ మొదలుపెట్టింది. తెలంగాణ విద్యాశాఖ మంత్రి కూతురు కార్పొరేట్ స్కూల్స్ పెడితే, రెవెన్యూ, సమాచారం శాఖ మంత్రి కూతురు ఇంటర్నేషనల్ స్కూల్స్ పెట్టింది. ఇక ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ప్రభుత్వ సంస్థలను పక్కన పెట్టేసి వాళ్ల వాళ్ల కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణంలో పడ్డారన్నారు.2014 కంటే ముందు సర్కార్ దవాఖానాల్లో ఐసీయూలు పని చేస్తలేవని, బెడ్లు లేవనే పరిస్థితులుండేవి. మూడు సంవత్సరాలు గడుస్తున్నా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఓపెన్ చేయలేదు, టిమ్స్ అల్వాల్, టిమ్స్ సనత్ నగర్, టిమ్స్ ఎల్బీ నగర్ ఇవన్నీ కూడా ఓపెన్ చేయకుండా అలానే ఉంచారన్నారు. మెడికవర్ ఆస్పత్రులు మాత్రం బ్రహ్మాండంగా ఓపెన్ అయినయి. సర్కార్ దవాఖానా, సర్కార్ బడులు మాత్రం ఓపెన్ చేయరని మన్నె క్రిశాంక్ ఫైర్ అయ్యారు.కేసీఆర్‌కు పొలం ఉంటే పెద్ద నేరం లాగా చేస్తున్నారు కదా.. మరి మీ స్కూల్స్ సంగతి ఏంటి..? మీ హ్యుందాయ్ షో రూమ్స్ సంగతి ఏంటి..? మీ మెడికవర్ హాస్పిటల్ సంగతి ఏంటి..? మీ డిఫెన్స్ కంపెనీల సంగతి ఏంటి..? మీ =9 కన్‌స్ట్రక్షన్స్, మాల్స్ సంగతి ఏంటి..? వీళ్ళ వ్యాపారాలు రూ. లక్ష కోట్లు దాటిపోయాయి. తెలంగాణలో గురుకుల పాఠశాలల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు



కెనడాలో కాల్పుల కలకలం..

ఇద్దరు భారత సంతతి వ్యక్తులు దుర్మరణం!


- **పక్కా ప్రణాళికతో టార్గెటెడ్ షూటింగ్.. ఘటనా స్థలంలోనే ఇద్దరూ మృతి**
- **నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాల గాలింపు**

కెనడా, నవంబర్ 21

కెనడాలో మరోసారి తుపాకీ కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు భారత సంతతికి చెందిన వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల భద్రతపై మరోసారి చర్చకు తెరలేపింది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ కాల్పుల ఘటన సాధారణ నేరంగా కాకుండా ముందస్తు ప్రణాళికతో నిర్వహించిన లక్ష్యిత దాడి (టార్గెటెడ్ షూటింగ్)గా భావిస్తున్నారు. బాధితులను లక్ష్యంగా చేసుకునే దుండగులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాల్పులు జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే తీవ్ర గాయాలపాలైన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించారు.

ప్రత్యేక బృందాలతో దర్యాప్తు

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తులు ఎవరు? బాధితులకు నిందితులతో గతంలో ఏమైనా వివాదాలు ఉన్నాయా? వ్యక్తిగత కక్షలతో ఈ దాడి జరిగిందా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు.ఘటనా స్థలంలోని ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ కాల్పుల వెనుక ఉన్న అసలు కారణాలు, నిందితుల వివరాలు పోలీసుల విచారణలో వెల్లడికావాల్సి ఉంది.



భారతీయుల్లో ఆందోళన

ఉపాధి, విద్య, వ్యాపారాల నిమిత్తం కెనడాలో నివసిస్తున్న భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇద్దరు భారత సంతతి వ్యక్తులు కాల్పుల్లో మరణించడం ప్రవాస భారతీయుల్లో ఆందోళన కలిగిస్తోంది. బాధిత కుటుంబాల్లో విషాదం నెలకొంది.

అయితే మృతుల పేర్లు, స్వస్థలాలు, కాల్పులు జరిగిన ప్రాంతం, ఘటనకు సంబంధించిన ఇతర వివరాలపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు పూర్తయిన తర్వాతే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదేమో: ఆర్బీఐ గవర్నర్

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఇలాగే కొనసాగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. స్విట్జర్లాండ్‌లోని స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు బంగాళదుంపలు త్వరగా ఉడకాలంటే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు ఎక్కువకాలం ఇదే స్థాయిలో కొనసాగితే ప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై మోపక తప్పదని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. ప్రస్తుతం చమురు కంపెనీలు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని చెప్పారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకమని అన్నారుఇంధన ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం కూడా పెరిగే ప్రమాదం ఉందని దీంతో వడ్డీ రేట్లు, వినియోగదారుల ఖర్చులు, రవాణా వ్యయం వంటి అంశాలపై ప్రభావం పడొచ్చని ఆర్బీఐ గవర్నర్ పేర్కొన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం విదేశీ మారక నిల్వలను కాపాడేందుకు ఇప్పటికే పలు చర్యలు ప్రారంభించింది. బంగారం, వెండి దిగుమతి సుంకాలను 15 శాతానికి పెంచడం, ఇంధన వినియోగాన్ని తగ్గించాలంటూ ప్రజలకు పిలుపునివ్వడం వంటి చర్యలు తీసుకుంది.

బంగారంపై కేంద్రం సంచలన నిర్ణయం..

త్వరలో కొత్త 'గోల్డ్ మానిటైజేషన్' పాలసీ!



ఢిల్లీ, మే 13 దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం (జవత్‌తీశ్రీ +శీజవతీఅఎవత్) కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. త్వరలో కొత్త 'గోల్డ్ మానిటైజేషన్ పాలసీ' తీసుకురానున్నట్లు సమాచారం. ఈ పథకం ద్వారా ప్రజల ఇళ్లలో నిల్వగా ఉన్న బంగారాన్ని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్రం ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 10 గ్రాముల బంగారం ఉన్నా బ్యాంకులో డిపాజిట్ చేసే అవకాశం కల్పించాలనే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ..

భారతీయుల వద్ద సుమారు 30,000 టన్నుల బంగారం నిల్వగా ఉందని అంచనా. అయితే ఈ బంగారం ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోవడంతో దేశానికి పెద్దగా ఉపయోగం లేదు. దీంతో ఏటా భారీ స్థాయిలో బంగారం దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది. ఈ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. రూపాయి విలువ కూడా ప్రభావితమవుతోంది. కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ ద్వారా ప్రజలు తమ బంగారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే దానిపై వడ్డీ పొందే అవకాశం ఉంటుంది. అదనంగా పన్ను మినహాయింపులు కూడా ఇవ్వాలని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనివల్ల సామాన్యులు ఇంట్లో ఖాళీగా ఉన్న బంగారంతో ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

గుండె జబ్బులకు కేవలం కొలెస్ట్రాల్, బీపీ మాత్రమే కాదు, ఇవి కూడా కారణమే.. హెచ్చరిస్తున్న వైద్యులు..


గుండె జబ్బులు అంటే చాలామంది వెంటనే కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, ధూమపానం లేదా వ్యాయామం లేకపోవడం వంటి కారణాలనే గుర్తు చేసుకుంటారు. అయితే వైద్య నిపుణులు ఇప్పుడు మరో కీలక అంశంపై హెచ్చరిస్తున్నారు. శరీరంలో నిశ్శబ్దంగా ఉండే హార్మోన్ల అసమతుల్యతలు కూడా గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలవని వారు చెబుతున్నారు. ముఖ్యంగా గుండె పరీక్షలు సాధారణంగానే కనిపించినా, లోపల హార్మోన్ సమస్యలు గుండెకు ముప్పు కలిగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. హార్మోన్లు శరీరంలోని రసాయన సందేశ వాహకాలు. ఇవి మెటబాలిజం నుంచి గుండె స్పందన వరకు అనేక కీలక పనులను నియంత్రిస్తాయి. ఈ హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటే ప్రభావం ఒక్క భాగానికే పరిమితం కాకుండా మొత్తం శరీరంపై పడుతుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యంపై దీని ప్రభావం నెమ్మదిగా కనిపించకుండా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

థైరాయిడ్ సమస్యలు ఉంటే..

థైరాయిడ్ సమస్యలు గుండె ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపే ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తిస్తున్నారు. హైపోథైరాయిడిజం అంటే థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉండటం, హైపర్‌థైరాయిడిజం అంటే అధికంగా ఉండటం ఈ రెండూ గుండెకు హానికరమే. థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉంటే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి రక్తనాళాలు గట్టిపడే ప్రమాదం ఉంటుంది. అదే హార్మోన్ అధికంగా ఉంటే గుండె వేగంగా కొట్టుకోవడం, హృదయ స్పందనలో అసమతుల్యత, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయి. ఇలాంటి థైరాయిడ్ సమస్యల లక్షణాలు చాలాసార్లు గుర్తించకుండా పోతాయి. అలసట, బరువు పెరగడం లేదా తగ్గడం, శక్తి లేకపోవడం వంటి లక్షణాలను చాలామంది ఒత్తిడి లేదా వయసు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు.

ఒత్తిడి హార్మోన్ ప్రభావం..

ఇక కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ కూడా గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఒత్తిడిని ఎదుర్కొనే సమయంలో కార్టిసాల్ ఉపయోగపడుతుంది. కానీ దీర్ఘకాలంగా ఇది అధిక స్థాయిలో ఉంటే అధిక రక్తపోటు, శరీరంలో వాపు, పొట్ట చుట్టూ కొవ్వు పెరగడం, మెటబాలిక్ సమస్యలు వంటి ప్రమాదాలు పెరుగుతాయి. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం కూడా అధికమవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హార్మోన్ల సమస్యలు ఒక్కటే కాకుండా పరస్పరం కలిసిపోవడం వల్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. ఉదాహరణకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ రక్తనాళాలను దెబ్బతీసి కొవ్వు పేరుకుపోవడాన్ని వేగవంతం చేస్తుంది. మహిళల్లో మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గిపోవడం వల్ల గుండెకు సహజ రక్షణ తగ్గుతుంది. పురుషుల్లో టెస్టోస్టెరాన్ అసమతుల్యత కూడా మెటాబాలిక్ మార్పుల ద్వారా గుండె



ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు..

హార్మోన్ సంబంధిత గుండె సమస్యలను గుర్తించడం కష్టమవడానికి ప్రధాన కారణం ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడమే. అలసట, నిద్రలేమి, మూడ్ మార్పులు, బరువు పెరగడం వంటి లక్షణాలను చాలామంది జీవనశైలి సమస్యలుగా తీసుకుంటారు. కానీ లోపల హార్మోన్ల అసమతుల్యత గుండెపై ప్రభావం చూపుతూనే ఉంటుంది. అందుకే ఇప్పుడు వైద్యులు సాధారణ కొలెస్ట్రాల్, బీపీ పరీక్షలతోపాటు హార్మోన్ పరీక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కారణం తెలియని అధిక రక్తపోటు, గుండె స్పందనలో అసమతుల్యత లేదా మెటాబాలిక్ సమస్యలు ఉన్నవారిలో హార్మోన్ స్థాయిలను పరీక్షించడం అవసర మని చెబుతున్నారు. హార్మోన్ అసమతుల్య తలను ప్రారంభ దశలో గుర్తిస్తే చాలావరకు నియంత్రించవచ్చు.

విదేశీ సూపర్ ఫుడ్స్ కోసం వెతకాల్సిన పనిలేదు.. వంటింట్లోనే ఉన్నాయి..

విదేశీ సూపర్‌ఫుడ్స్ కోసం వెతకాల్సిన అవసరం లేకుండానే భారతీయ వంటగదిలోనే ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పదార్థాలు దాగి ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ వాడే కొన్ని సాధారణ మసాలా దినుసులు కూడా బెర్రీల వంటి సూపర్‌ఫుడ్స్‌కు సమానమైన యాంటీఆక్సిడెంట్ శక్తిని అందించగలవని తాజా సూచనలు వెల్లడిస్తున్నాయి. బెర్రీలు, నట్స్, ఆలివ్ ఆయిల్, ఆకుకూరలు వంటి సూపర్‌ఫుడ్స్ ఆరోగ్యానికి మంచివని ఫిట్‌నెస్ నిపుణులు తరచూ సూచిస్తుంటారు. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటి ప్రయోజనాలు కలిగిస్తాయి.

అర టీస్పూన్ మోతాదులో చాలు..

అయితే ఇంట్లోనే ఉండే జీలకర్ర, దాల్చిన చెక్క, లవంగం వంటి మసాలాలు కూడా శరీరానికి సమానంగా మేలు చేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. సరైన మసాలాలను కేవలం అర టీస్పూన్ మోతాదులో తీసుకున్నా ఒక బౌల్ బెర్రీలకు సమానమైన యాంటీఆక్సిడెంట్ శక్తిని పొందవచ్చని చెబుతున్నారు. ఈ ప్రత్యేక మిశ్రమంలో అర టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, ఒక చిటికెడు లవంగం పొడి ఉంటాయి. ఈ కలయిక జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా శరీర మెటబాలిజాన్ని కూడా బలోపేతం చేస్తుందని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు.

దాల్చిన చెక్క జీలకర్ర.

దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని పలు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి మధుమేహం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. జీలకర్ర జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఇది ఉపయోగకరంగా ఉంటుంది. లవంగంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనికి యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబియల్ గుణాలు ఉండటంతో శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. ఇక ఈ మసాలా మిశ్రమాన్ని గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. అలాగే భోజనం మీద చల్లి తీసుకోవచ్చు లేదా రోజువారీ ఆహారంలో



భాగంగా చేర్చుకోవచ్చు.

ఈ మిశ్రమం పరిమాణంలో చిన్నదైనా శరీర కణాల స్థాయిలో పనిచేసి మెటబాలిక్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఒకేసారి ఎక్కువగా తీసుకోవడం కంటే ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకోవడమే ముఖ్యమని సూచిస్తున్నారు. సరైన ఆహార ఎంపికలు ఆరోగ్యంపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయని, ఆరోగ్య సంరక్షణ ఎప్పుడూ క్లిష్టంగా ఉండాల్సిన అవసరం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

తేనెలో అసలు ఎన్ని రకాలు ఉన్నాయో.. ఏది ఎలాంటి రుచిని అందిస్తుందో తెలుసా..?

నిశీఅవఎ । తేనె బంగారు రంగు, మధురమైన వాసన, సహజ గుణాలతో ప్రసిద్ధి చెందిన ఆహార పదార్థం. శతాబ్దాలుగా ఇది ఆహారంగానే కాకుండా సంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగంలో ఉంది. పూల నుంచి తేనెటీగలు సేకరించే మకరందం ఆధారంగా తేనె రుచి, రంగు, గాఢత్వం మారుతూ ఉంటాయి. అందుకే అన్ని తేనెలు ఒకేలా ఉండవు. కొన్ని తేనెలు తేలికపాటి రుచితో ఉంటే, మరికొన్ని బలమైన గాఢమైన రుచిని కలిగి ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కొన్ని ముఖ్యమైన తేనె రకాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు. తేనెటీగలు ఏ పూల నుంచి మకరందాన్ని సేకరిస్తాయో దానిపైనే తేనె ప్రత్యేకత ఆధారపడి ఉంటుంది. ఒకే రకం పూల నుంచి సేకరించిన మకరందంతో తయారైనది మోనోఫ్లోరల్ హనీగా పిలుస్తారు. వివిధ పూల నుంచి సేకరించిన మకరందంతో తయారయ్యేది వైల్డ్ ఫ్లవర్ లేదా మల్టీఫ్లోరల్ హనీగా ఉంటుంది.

ప్రభావితం చేసే పలు అంశాలు..

వాతావరణం, నేల స్వభావం, ప్రాసెసింగ్ విధానం కూడా తేనె రుచిని ప్రభావితం చేస్తాయి. అకేసియా తేనె చాలా లేత రంగులో ఉండి స్వల్ప పూల వాసనతో మృదువైన తీపి రుచిని కలిగి ఉంటుంది. అధిక ఫ్రక్టోజ్ ఉండటం వల్ల ఇది చాలా కాలం ద్రవరూపంలోనే ఉంటుంది. టీ, పెరుగు, పండ్లపై



చల్లుకోవడానికి లేదా సలాడ్ డ్రెస్సింగ్‌లలో ఉపయోగించడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. అలాగే న్యూజిలాండ్‌లో పెరిగే మనూకా మొక్క మకరందం నుంచి మనూకా తేనె తయారవుతుంది. దీనికి గాఢమైన, కొంచెం చేదు కలిగిన ప్రత్యేక రుచి ఉంటుంది. యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా ఆరోగ్యపరంగా కూడా దీనికి మంచి పేరు ఉంది. వేడి పానీయాలు, మారినేడ్స్ లేదా నేరుగా తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది.

క్లోవర్ తేనె వినియోగం ఎక్కువ..

వైల్డ్ ఫ్లవర్ తేనె వివిధ రకాల పూల నుంచి సేకరించిన మకరందంతో తయారవుతుంది. ఈ తేనె రుచి, రంగు కాలానుసారం మారుతూ ఉంటుంది. కొన్ని తేనెలు తేలికపాటి రుచిని కలిగి ఉండగా, మరికొన్ని గాఢమైన రుచిని ఇస్తాయి. వంటలు, బేకింగ్, బ్రెడ్‌పై రాయడానికి దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఎక్కువగా వినియోగించే తేనెల్లో క్లోవర్ తేనె ఒకటి. లేత బంగారు రంగు, మృదువైన తీపి రుచి దీనికి ప్రత్యేకత. టీ, టోస్ట్, సీరియల్స్, బేకరీ పదార్థాల్లో దీన్ని సాధారణంగా ఉపయోగిస్తారు. బక్‌వీట్ తేనె గాఢమైన రంగు, మందమైన గాఢత్వంతో ఉంటుంది. మొలాసిస్ తరహా రుచి, స్వల్ప పొగ వాసన కలిగి ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ తేనెను బలమైన రుచులను ఇష్టపడేవారు ఎక్కువగా తీసుకుంటారు. జింజర్ బ్రెడ్, స్పైసీ కేక్స్ వంటి బేకింగ్ వంటల్లో ఇది బాగా సరిపోతుంది.

పేస్ట్రీలు, కేకులకు అయితే..

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రసిద్ధి చెందిన హీతర్ తేనె గాఢ అంబర్ రంగులో ఉండి జెల్లీ తరహా టెక్స్చర్ కలిగి ఉంటుంది. పూల వాసనతోపాటు చెక్క వాసన కలిసిన ప్రత్యేక రుచి ఉంటుంది. చీజ్, రోస్ట్ చేసిన మాంసాహార వంటకాలు, క్రంపెట్స్‌తో ఇది బాగా సరిపోతుంది. సిట్రస్ పూల మకరందం నుంచి తయారయ్యే ఆరెంజ్ బ్లాసమ్ తేనెకు సున్నితమైన నారింజ వాసన ఉంటుంది. డెజర్ట్స్, హెర్బల్ టీలు, సలాడ్ డ్రెస్సింగ్‌లలో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. పేస్ట్రీలు, కేకులకు కూడా ఇది మంచి కాంబినేషన్‌గా ఉంటుంది. ఇక ముడి తేనెని ఎక్కువగా వేడి చేయకుండా సహజ రూపంలోనే ఉంచుతారు.



ప్రశాంత్ వర్మకు షాక్?..

వైష్ణవ్ తేజ్‌తో ప్రైమ్‌షో 'హను-మాన్ 2' అనౌన్స్‌మెంట్

టాలీవుడ్‌లో అందరినీ షాక్‌కి గురిచేస్తూ 'హను-మాన్ 2' సినిమాపై ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ అధికారిక ప్రకటన చేసింది. మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా, విభిన్న కథలతో ఆకట్టుకునే విఐ ఆనంద్ దర్శకత్వంలో ఈ భారీ పాన్-ఇండియా సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రానికి 'హను-మాన్ 2 -- ది రైజ్ ఆఫ్ వానరాస్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. గతంలో 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'ఊరు పేరు భైరవకోన' వంటి ఫాంటసీ, థ్రిల్లర్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న విఐ ఆనంద్, ఈసారి సరికొత్త పౌరాణిక ఫాంటసీ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.తాజాగా విడుదల చేసిన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులో కాషాయ వస్త్రం కట్టుకున్న వైష్ణవ్ తేజ్ కండలు తిరిగిన శరీరంతో వెనుకకు తిరిగి నిలబడి ఉండగా, ఒక భారీ హనుమంతుడి తోక ఆయనను చుట్టుకుని ఆకాశంలోకి ఎత్తుతున్నట్లుగా పోస్టర్‌ను ఎంతో ఆకట్టుకునేలా రూపొందించారు. మొదటి భాగం 'హను-మాన్' సినిమాను నిర్మించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సీక్వెల్‌ను కూడా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది.

మరోవైపు, ఈ ప్రకటన ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో పెద్ద చర్చకు దారితీసింది. మొదటి భాగం 'హను-మాన్'కు దర్శకత్వం వహించిన ప్రశాంత్ వర్మ, ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రిషబ్ శెట్టి హీరోగా 'జై హనుమాన్' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అయితే 'హను-మాన్' కథ, సీక్వెల్ హక్కులు తమ నిర్మాణ సంస్థకే చెందుతాయని భావిస్తున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, ఇప్పుడు వైష్ణవ్ తేజ్ -- విఐ ఆనంద్ కాంబినేషన్‌లో నేరుగా 'హను-మాన్ 2' ప్రకటించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుండగా, ఇందులో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర బృందం త్వరలో వెల్లడించనుంది.



బహిరంగంగా ఆమెకి క్షమాపణ చెప్పిన నభా నటేష్

అందాల తార నభా నటేష్ (చీుఎస్ట్రు చీుఁవంస్త్ర) గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ చిన్నది ప్రస్తుతం పలు క్రేజీ పాన్-ఇండియా సినిమాలతో బిజీగామారింది. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా స్వయంభు (ాఘుఝుఎస్ట్రుబ)ఆమె కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెల్సిందే. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నభా, తాజాగా తన తల్లికి బహిరంగంగా క్షమాపణలు చెప్పుకొచ్చింది. అది ఆమె ఫన్నీగానే పెట్టినా కూడా ప్రతి కూతురు కూడా దానికి కనెక్ట్ అవుతారు. ఏ విషయంలో అయినా తల్లినే కరెక్ట్ అని, ఆమె మాటలు వినకుండా ఉన్నందుకు తాను ఇప్పుడు బాధ పడుతున్నట్లు తెలిపింది. అందుకే సోషల్ మీడియా ద్వారా అమ్మకి సారీ అంటూ పోస్ట్ పెట్టింది. భాషలు నేర్చుకోండి

ఇటీవల నాకు తెలిసొచ్చిన ఒక నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకుంటున్నాను. అమ్మ సలహాలను ఎన్నో ఏళ్లుగా పట్టించుకోకుండా, నాకే ఎక్కువ తెలుసని అనుకున్నాను. కానీ ఇప్పుడు ఒప్పుకోక తప్పడం లేదు.. మా అమ్మ చెప్పేది కరెక్టే. ఏం తినాలి, ఎప్పుడు పడుకోవాలి, అతిగా ఆలోచించడం ఎప్పుడు ఆపాలి.. ఆఖరికీ నా కడుపు సహకరించనప్పుడు ఏం చేయాలి అన్నదానికీ అమ్మ దగ్గర సమాధానం ఉంటుంది. కానీ నేనేం చేస్తాను? గూగుల్‌లో వెతుకుతాను, రీల్స్ చూస్తాను, ఫ్రెండ్స్‌ని అడుగుతాను, ఏవేవో చిట్కాలు ప్రయత్నిస్తాను. మొదట అడగాల్సిన అమ్మను తప్ప అందరినీ అడుగుతాను' అంటూ తన అలవాట్లను ఎంతో సహజంగా, ఫన్నీగా రాసుకొచ్చింది. అంతేకాకుండా, అందరి ముందు ఈ నిజాన్ని ఒప్పుకోవడం కొంచెం కష్టంగానే ఉన్నా ఈసారి కూడా అమ్మే కరెక్ట్ అని అంగీకరించింది. అమ్మ మాట విననందుకు ఇది తన బహిరంగ క్షమాపణ అని పేర్కొంటూ, 'నేను ముందే చెప్పాను కదా' అనేలోపే... సారీ అమ్మా!' అంటూ హార్ట్ ఎమోజీతో ఈ పోస్ట్‌ను ముగించింది.

ఎవరికో నిరూపించుకోవాల్సిన అవసరం లేదు'



నటి కీర్తి సురేశ్ తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన రూమర్స్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో పలువురు నటులతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ గతంలో ప్రచారం జరిగినప్పుడు బాధపడినట్లు తెలిపారు. తాజాగా తన చిత్రం 'సత్యవాన్ సావిత్రి' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో భర్త ఆంటోనీ తటిల్‌తో తన అనుబంధం, రూమర్స్‌పై స్పందించారు.

ఆ వార్తలు నన్ను బాధించేవి

'ఇండస్ట్రీలో నటులతో నాకు సంబంధాలు ఉన్నాయంటూ వచ్చే వార్తలు నన్ను బాధించేవి. ఎందుకంటే ఇప్పటివరకు నేను ఒక్కరితోనే ప్రేమలో ఉన్నాను. అది కూడా ఆంటోనీతోనే. ఈ రూమర్స్‌పై ఏమైనా స్పందించాలా? అని ఆంటోనీ నన్ను అడిగేవాడు. కానీ అంతకుమించి ఎప్పుడూ నన్ను ప్రశ్నించలేదు. మా ఇద్దరికీ ఎలాంటి అభ్యంతరం లేనప్పుడు.. నేను ఎవరికో నిరూపించుకోవాల్సిన అవసరం కూడా లేదు. అందుకే అలాంటి వార్తలను పట్టించుకోను' అని కీర్తి స్పష్టం చేశారు.

15 ఏళ్ల పాటు ప్రేమలో..

'నా భర్త ఆంటోనీ చాలా మంచి వాడు. నా కెరీర్‌కు ఆయన ఎంతో మద్దతుగా నిలుస్తుంటారు. నేను నిరాశలో ఉన్నప్పుడు ధైర్యం చెబుతూ, ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తారు. ఆంటోనీకి సినిమా రంగానికి సంబంధించిన హడావుడి, ప్రచార కార్యక్రమాలు పెద్దగా ఇష్టం ఉండవు. అందుకే ఆయనను ఇబ్బందికర పరిస్థితుల్లోకి తీసుకెళ్లాలని అనుకోను' అని తెలిపారు. కాగా సుమారు 15 ఏళ్ల పాటు ప్రేమలో ఉన్న కీర్తి సురేశ్, ఆంటోనీ తటిల్ 2024లో వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే.

ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్.. భారత జట్టు ప్రకటన



వడోదర వేదికగా నవంబర్ 26 నుంచి ఇంగ్లండ్‌తో మొదలుకానున్న ఐదు మ్యాచ్‌ల టీ20× సిరీస్ కోసం బీసీసీఐ శుక్రవారం భారత మహిళల అండర్-19 జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు వికెట్ కీపర్ భవికా అహిరే సారథ్యం వహించనుంది. బౌలింగ్ ఆల్‌రౌండర్ అనాది తగ్దే వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యింది. 2027 ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌కు సన్నాహకంగా మన అమ్మాయిలకు ఈ సిరీస్ ఉపయోగపడనుంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లకు వడోదర వేదిక కానుండగా, మిగిలిన మూడు మ్యాచ్‌లకు సూరత్ ఆతిథ్యమివ్వనుంది. నవంబర్ 26న తొలి టీ20, 28న రెండో టీ20, డిసెంబర్ 1న మూడో టీ20,3న నాలుగో టీ20, 6న చివరి టీ20 జరగనుంది.

మ్యాచ్‌ల షెడ్యూల్ వివరాలు..

తొలి టీ20- నవంబర్ 26, వడోదర

రెండో టీ20- నవంబర్ 28, వడోదర

ఇంగ్లండ్‌పై ఆల్‌రౌండ్ షో..

చరిత్ర సృష్టించిన ఆసీస్ ఆల్‌రౌండర్

మెల్‌బోర్న్ వేదికగా శనివారం రాత్రి ఆస్ట్రేలియాఐ ఇంగ్లండ్ మధ్య జరిగిన హైవోల్టేజీ మ్యాచ్ అభిమానులను అలరించింది. మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్‌లో భారత సంతతి క్రికెటర్ నిఖిల్ చౌదరి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో హీరోగా నిలిచాడు.నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నిఖిల్ చౌదరి ఛేదన సమయంలో ఉండే ఒత్తిడిని తట్టుకొని 38 బంతుల్లోనే 66 పరుగులు సాధించి ఆసీస్ గెలుపుకు బాటలు వేశాడు. నిఖిల్ చౌదరికి ఇదే తొలి అంతర్జాతీయ టీ20 ఫిఫ్టీ కావడం విశేషం. అంతకముందు బౌలింగ్‌లో రెండు కీలక వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.ఈ నేపథ్యంలోనే నిఖిల్ చౌదరి ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అదేంటంటేఐ ఇంగ్లండ్‌తో టీ20ల్లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన రెండో ఆసీస్ బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. 2018లో హోబర్ట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన టీ20లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి గ్లెన్ మ్యాక్స్‌వెల్ (58 బంతుల్లో 103 నాటౌట్) అజేయ సెంచరీ సాధించి తొలి స్థానంలో నిలిచాడు.



రెండో స్థానంలో నిఖిల్ చౌదరీ ఉండగాఐ మూడో స్థానంలో జార్జ్ బెయిలీ (28 బంతుల్లో 20 నాటౌట్‌బి 2014లో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో) కొనసాగుతున్నాడు. తన కెరీర్‌లో మూడో టీ20 ఆడుతున్న నిఖిల్ చౌదరి ఇప్పటివరకు లిస్ట్?ధఏ టీ20 క్రికెట్‌లో 1200 పరుగులు చేయడంతో పాటు తన లెగ్‌బ్రేక్ బౌలింగ్‌తో 32 వికెట్లు పడగొట్టాడు. తాజా అర్ధసెంచరీతో నిఖిల్ చౌదరి ఆసీస్ జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే పనిలో పడ్డాడు.

నిఖిల్ చౌదరి ఢిల్లీలో జన్మించాడు. 2017?ధ2019 మధ్య కాలంలో పంజాబ్ జట్టు తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (ం20)ఐ విజయ్ హజారే ట్రోఫీ (లిస?ట్ఘూ) లలో ఆడాడు. ప్రస్తుత భారత స్టార్ క్రికెటర్లు శుభ్మన్ గిల్ఐ అభిషేక్ శర్మలతో కలిసి నిఖిల్ దేశవాళీ క్రికెట్ ఆడాడు. అలాగే ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్ ట్రయల్స్‌లో కూడా పాల్గొన్నాడు.